

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 4 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 19








ఎమ్మెల్యే లకు, మాజీ ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మకంగా మారిన మున్సిపల్ ఎన్నికలు

స్వయంగా రంగంలోకి దిగిన ప్రజాప్రతినిధులు

# మున్సిపల్ సవాళ్లు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలు ఎమ్మెల్యేలకు, మాజీ ఎమ్మెల్యేలకు సవాల్‌గా మారాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. గుర్తులతో నిర్వహిస్తున్న ఎన్నికలు కావడం ప్రజా ప్రతినిధులుగా గెలచిన తరువాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో వారికి ప్రతిష్టాత్మకంగా మారాయి. తమ ఓటు బ్యాంకు పదిలంగా ఉందా లేదా, ప్రభుత్వం పై ప్రజాను కూలతను తెలియ చేసుందుకు ఎన్నికలు రెఫరెండంగా మారాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అయితే మున్సిపల్ పరిధిలో గ్రూపు రాజకీయాలు మిగతా 2లో..

శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

## పవన్ కళ్యాణ్ సతీమణి



2 లో




3 లో

అందరి సమన్వయంతో

## జాతర సక్సెస్ చేసుకున్నాం

జాతరలో లోపాలను సవరించుకుంటాం

పూజారులు, మీడియాకు జరిగిన అసౌకర్యం పునరావృతం కాదు

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మేడారంలో కొనసాగుతున్న

## మొక్కులు

నేడు తిరుగు వారం పండుగ



2 లో

8న సీఎం సభ నిర్వహణకు

## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

చెల్పూర్లో సభా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్



2 లో

## పాము కాటుకు గురైన గురుకులం విద్యార్థిని



2 లో

## జూ పార్కులో తెల్ల పులి మృతి



# మున్సిపల్ సవాళ్లు

మొదటి పేజీ తరువాయి..

ఒకే పార్టీలో నాయకుల మధ్య విభేదాలు తదితర కారణాలు అధికార పార్టీ ఎమ్మెల్యేలకు , ప్రతిపక్ష పార్టీ నేతలకు తలనొప్పిగా మారాయి. గతంలో అవకాశాలు రాని వాళ్లు , రిజర్వేషన్లు కలిసొచ్చిన నాయకులు, పార్టీ మారిన నాయకులు, సినియర్లు, పాత కొత్త నాయకుల్లో ఒక్కో చోట ఇద్దరు కంటే ఎక్కువ ఆసక్తి చూపిన నేపథ్యంలో వారిని ఒక తాటి పైకి తీసుక రావ డానికి తిప్పలు పడ్డారు. దీంతో గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకున్నారు. ముఖ్యంగా ప్రజా బలంతో పాటు ఆర్థిక బలం ఉందా లేదా ప్రత్యేర్థులతో పోలిస్తే పార్టీ టికెట్ ఇస్తున్న అభ్యర్థుల ఎలా ఉన్నారని ఆరా తీసి బరిలో దింపారు.

## చైర్మన్ స్థానాల కైవసమే లక్ష్యం...

చైర్మన్ స్థానాల కైవసమే లక్ష్యంగా అటు అధికార పార్టీలు ఎమ్మెల్యే, ఇటు ప్రతిపక్ష పార్టీ మాజీ ఎమ్మెల్యేలు దృష్టి సారించారు. చైర్మన్ స్థానాలు గెలిచి క్లీన్ స్వీప్ చేయాలని వారికి పార్టీ అధిష్టానాలు సూచించినట్లు తెలిసింది. ఈ మేరకు అన్ని కౌన్సిలర్ స్థానాలు లక్ష్యంగా పని చేయాలని ఆదేశించినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నేతలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాజకీయ వేడి నెలకొంది. గెలుపే లక్ష్యంగా కసరత్తు చేస్తున్నారు.తన కేడర్ ను సన్నద్ధం చేస్తున్నారు. దీంతో ఎన్నికల ప్రచారం ఉధృతం గా మారింది.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్ సతీమణి

హనుమకొండ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సతీమణికి ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో ముఖ్య అర్చకులు చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మలు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# జూ పార్కులో తెల్ల పులి మృతి

హనుమకొండ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ కాకతీయ జూ పార్కులో పర్యాటకులను అలరిస్తున్న తెల్లపులి మృతి చెందింది. వృద్ధాప్య సమస్యలతో పాటు గుండెపోటు రావడంతో ప్రాణాలు విడిచినట్లు అటవీ శాఖాధికారులు వెల్లడించారు. సాధారణంగా పులుల ఆయుష్షు 14 సంవత్సరాలు కాగా ఇది అంతకంటే ఎక్కువ కాలం జీవించిందని పేర్కొన్నారు. రెండు నెలలుగా వైద్యులు చికిత్స అందించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. నిబంధనల ప్రకారం పోస్ట్ మార్టం నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు.

# అప్పుల బాధతో గడ్డిమందు తాగి కౌలు రైతు మృతి



మంగపేట(ఏటూరునాగారం), ఫిబ్రవరి 3, సూర్య(మేజర్ న్యూస్):అప్పుల బాధతో గడ్డిమందు తాగి కౌలు రైతు మృతి చెందిన ఘటన ఏటూరునాగారం మండల కేంద్రం లో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ ఐ రాజ్ కుమార్ మరియు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఏటూరునాగారం మండల కేంద్రంకి చెందిన బట్టు నర్సయ్య (65) కౌలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న క్రమంలో గత కొన్ని సంవత్సరంల నుండి అనుకున్న రీతిలో దిగుబడి రాక అప్పులు అవ్వడంతో మనస్తాపానికి గురైనాడని. ఈ క్రమంలో ఆరోగ్యం సైతం క్షీనిచడంతో జనవరి 29 మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగినట్టు తెలిపారు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు బట్టు నర్సయ్యను ఏటూరునాగారంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో అడ్మిట్ చేసి, మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 7గంటల ప్రాంతంలో మృతి చెందినట్టు అతని కొడుకు బట్టు కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పంచనామా నిర్వహించినట్టు ఎస్ ఐ రాజ్ కుమార్ తెలిపారు.

# మేడారంలో కొనసాగుతున్న మొక్కులు



భక్తులు పూజారుల కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా నేడు పుట్టు వెంట్రుకలు పసుపు కుంకుమ ఎత్తు బంగారం బెల్లం సమర్పించి డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. దీనితో మహా జాతర ముగిసినట్లు పూజారులు సంకేతం అందించనున్నారు.

తాడ్వాయి ఫిబ్రవరి 3మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ముగిసినప్పటికీ భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో హాజరై వనదేవతలకు ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పసుపు కుంకుమ బంగారం బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పించి దేవతలను దర్శించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. అనంతరం సమీపంలోని పరిసరాలలో కుటుంబ సభ్యులతో వంట వార్పు చేసుకుని విందు భోజనాలు చేస్తున్నారు.దీనితో మేడారం భక్తులతో సందడి కొనసాగుతున్నది.

## నేడు తిరుగు వారం పండుగ

మేడారంలో సమ్మక్క సారలమ్మ తిరుగువారం పండగను పూజారులు బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు.మహా జాతర నిర్వహించి వారం రోజులు అయినందున తిరుగువారం పండుగ నిర్వహించడం ఆదివాసీల సంప్రదాయం ఇందులో భాగంగా ఉదయము నుంచి దేవతల గద్దెల ఆవరణలో శుభ్రపరచి రంగురంగుల ముగ్గులతో గద్దెలను అలంకరిస్తారు. మేడారంలోని సమ్మక్క గుడి కన్నేపల్లి లో సారలమ్మ గుడి కొండాయిలో గోవిందరాజుల, పూనుగొండ్ల కామారం లో పగిడిద్దరాజు తదితర దేవతల గుడులను శుభ్రపరిచి అలంకరిస్తారు. దేవతల వస్తు సామర్థ్యం శుద్ధపరిచి భద్రపరుస్తారు.అంతేకాకుండా జాతర సమయంలో మొక్కులు చెల్లించలేని





# పాము కాటుకు గురైన గురుకులం విద్యార్థిని



ఇనుగుర్తి, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలకు చెందిన విద్యార్థిని పాముకాటుకు గురైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న అష్మిత అనే విద్యార్థిని దండం పై నుండి దుస్తులు తీస్తున్న క్రమంలో అప్పటికి అక్కడే ఉన్నటువంటి విషరహితమైన పాము అరచేతిని కరవడంతో రక్తస్రావం అయింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్య సిబ్బందితో ప్రధమ చికిత్స చేయించి 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఇది ఇలా ఉండగా గత కొద్ది నెలల నుండి విద్యార్థులతో ప్రిన్సిపల్ ప్రవర్తించే తీరుపై, వారికి పెట్టే భోజన విషయంలో పలు ఆరోపణలు వస్తున్నప్పటికీ విద్యార్థులు కనీసం తమ బాధలను చెప్పుకోవడానికి వీలు లేకుండా వ్యవహరిస్తున్నారు. అంతేగాక మీడియా వారిని కూడా కళాశాల ఆవరణంలోకి అనుమతించకుండా గేటు వద్దే నిలిపేస్తూ అంతరంగికంగా కళాశాలలో ఏం జరుగుతుందో తెలియకుండా నిజాలను దాస్తు వస్తున్నారు. అయితే పరిసరాల అపరిశుభ్రత కారణంగానే పాములు, తేళ్లు కళాశాలలోకి వస్తాయని పరిశుభ్రత లోపం వల్లే విద్యార్థిని పాముకాటుకు గురైందని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు ప్రిన్సిపాల్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# 8న సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

గణపురం రూరల్ ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 8న చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీ ఎదురుగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా ఎస్పీ సంకీర్త్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, వీఐపీ గ్యాలరీ, ప్రజల కోసం ఏర్పాటు చేయనున్న గ్యాలరీలు, పార్కింగ్ సదుపాయాలు, రహదారి వసతులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, భద్రతా పరంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లు సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, ఆర్ అండ్ బీ ఈఈ రమేష్ అధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పట్టణాలు పల్లెల అభివృద్ధి

### 20వ వార్డ్ బి జె పి అభ్యర్థి కొత్త సురేందర్ నుభారీ మెజారిటీతో గెలిపించాలి

### ములుగు బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

ములుగు క్రైమ్, ఫిబ్రవరి 03,(మేజర్ న్యూస్ సూర్య): భారతీయ జనతా పార్టీ ములుగు మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొత్త సురేందర్ ఆధ్వ ర్యంలో గడప - గడపకు ప్రచారం చేసిన భారతీయ జనతా పార్టీ నాయకు లు ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు ప్రజల అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని అన్నారు ములుగు మున్సిపాలిటీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ విడుదల చేస్తున్న డబ్బులు ఇటు గ్రామానికి గ్రామ పంచాయతీలకు





అదేవిధంగా మున్సిపాలిటీలకు భారతీయ జనతా పార్టీ ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు జీరో బడ్జెట్ కేటాయించి సొమ్ము కేంద్రం ఇస్తే సోకులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది అని అన్నారు. రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభి వృద్ధి శూన్యము అని అన్నారు. ఒకసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి వందల కోట్ల రూపాయలు ములుగు మున్సిపాలిటీకి ఇచ్చి మేము అభివృద్ధి చేసి చూపిస్తాం అని అన్నారు. నేటికీ కూడా ములుగులో అభివృద్ధి చెందింది అంటే నరేంద్ర మోడీ ఇచ్చిన డబ్బులతో మాత్రమే నేడు అభివృద్ధి చేసిందని అన్నారు సైడ్ డ్రైనేజీ కాలువలు, విధి దీపాలు గ్రామీణ సడక్ యోజన ద్వారా సిసి రోడ్లు డంపింగ్ యార్డ్ లో స్మశాన వాటికలు సంబంధించిన ప్రతి ఒక్క రూపాయి కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఇస్తుందని అన్నారు. దయచేసి 20వ వార్డు కౌన్సిలర్ ప్రజలందరికీ ఒకసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి అని అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు ప్రచారంలో పాల్గొని కొత్త కొత్త సురేందర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడప తిరుగుతూ ఓటర్లను కోరారు.

## హైమాస్ట్ లైట్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయండి

### నగర మేయర్ గుండు సుధారాణి



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య: సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో హైమాస్ట్ లైట్లు సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లోని బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో నిర్మిస్తున్న రోడ్డు, కాంపౌండ్ పనులను వాటి లెవెల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సివిల్ పనులను నాణ్యత తో చేపట్టాలని అలాగే ప్లాంటేషన్ పనులను చేపట్టి గ్రీనరీ ఉండేలా చూడాలని సూచించారు. కాంపౌండ్ వాల్ చుట్టూ అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, చెత్త తరలింపు వాహనాలు షెడ్ లోనే ఉండేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు రవి కుమార్, మహేందర్ ,మాధవి లత తో పాటు డి ఈ లు రాజ్ కుమార్ , కార్తీక్ రెడ్డి ,ఏ ఈ ఫణి తదితరులు పాల్గొన్నారు.

## అందరి సమన్వయంతో జాతర సక్సెస్ చేసుకున్నాం

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహాజాతరలో భక్తుల భద్రత, క్షేమంగా దర్శనం చేయించడంపైనే పోలీసు శాఖ ప్రత్యేక దృష్టిసారించిందని, జాతరలో లోపాలను సవరించుకొని వచ్చే జాతరకు పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు పోతామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ స్పష్టం చేశారు. సమ్మక్క, సారలమ్మ జాతర సక్సెస్ కోసం కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ జాతరలో నాలుగు రోజులలో భక్తులు అధికంగా తరలి వస్తారని, ఈసారి ముందస్తుగానే 80లక్షల మంది భక్తులు దర్శించుకోవడంతోపాటు ప్రధాన జాతర సందర్భంగా కోటిన్నర మంది భక్తులు రాగా సజావుగా దర్శనం చేయడం లో పోలీసులు సక్సెస్ అయ్యారన్నారు. వివిధ శాఖల అధికా రులతో కలిసి క్రౌడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఎక్కడా ఇబ్బం దులు కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా జిల్లా పోలీసు అధికారులు 40రోజులు ఇక్క డే ముండి పనిచేశారని, గద్దెల పరిసరాలు కొత్తగా రూపుదిద్దుకోవడంతో పూజారులు, ఎండోమెంట్ అధికారు లు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు అసౌకర్యం కలిగిం దన్నారు. వచ్చే మహాజాతరలో ఇలాంటి తప్పిదాలు మళ్లీ జరుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. జాతరపై రివ్యూ జరుపుకొని ఎలాంటి పొరపాట్లు జరిగాయో తెలుసుకున్నామ ని, తాడ్వాయి- మేడారం రూట్ లో ట్రాఫిక్ సమస్యలు ఆర్టీసీ బస్సులు, వీవీఐపీ వాహనాలతో జరిగాయన్నారు. క్రైం రేట్ గత జాతరకంటే తక్కువగా ఉందని, యాక్సిడెంట్లు సైతం తక్కువగా ఉన్నాట్లు వెల్లడిం చారు. వీఐపీ, సాధారణ భక్తుల క్యూలైన్లలో మార్పులు చేపడుతామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 36మందిని గుర్తించి పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. డ్రోన్ కెమెరాల సహాయంతో నిత్యం పర్యవేక్షిస్తూ సాధారణ భక్తులకు దర్శనం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టామని, కొందరు కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు సిఎం కప్ క్రీడల పోటీలు



మహాదేవపూర్. ఫిబ్రవరి 3.మేజర్ న్యూస్ సూర్య: చీఫ్ మినిస్టర్ కప్ 2025 -26సంవత్సరం కు గాను మండల స్థాయి ఆటల పో టీలు నిర్వహిస్తున్నట్లు ఎం పిడిఓ రవీంద్రనాథ్ తెలి పారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బుధ వారం ఉదయం 9గంటల కు ప్రారంభించబడు తాయ ని మధ్యాహ్నం 3గంటలకు గెలుపొం దిన క్రీడాకారులు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఓ రవీంద్రనాథ్ కోరారు.

## మద్దుల పల్లి జిపి లో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు



మహాదేవపూర్ ఫిబ్రవరి 3.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎల్పుల సరిత ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేశారు.గ్రామంలోని సమస్యలను మౌఖికంగా చెప్పడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్సులో వేయవచ్చని సర్పంచ్ సునీత తెలిపారు. ప్రతి సోమవారం ఫిర్యాదు బాక్సు తెరిచి అందులో వచ్చిన సమస్యలను పరిశీలించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.సోషల్ మీడియాలో సమస్యలను వైరల్ చేయకుండా, నేరుగా ఫిర్యాదు బాక్స్ ద్వారా సమస్యలను తెలియజేయాలని గ్రామస్తులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## అంకన్నగూడెంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



ములుగు రూరల్, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మండలం అంకన్నగూడెంలో ఫిబ్రవరి 2న జరగనున్న శ్రీ బాలకుమా రస్వామి జాతరను పురస్కరించుకుని మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకనగూడెం గ్రామ జట్టుకు టీషర్టులు అందజేశారు. క్రీడల్లో స్నేహపూర్వకంగా ఆడాలని, గెలుపు-ఓటములు సహజమని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రీడల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆయన క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ నాయకులు తిరుపతి, సుమన్, మనోజ్, ప్రవీణ్, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# సఖి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత



గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్కు ఆదేశాలు జారీ చేశారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి



రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎన్నికల హోరు ప్రచార జోరు

### 11వ వార్డులో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి గడప గడప ప్రచారం

### డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు ను గెలిపించాలంటూ ఓటర్లకు అభ్యర్థన

తొర్రూర్ ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారం 11వ వార్డులో కాంగ్రెస్ హోరు ప్రచార జోరు ఊపందుకుంది. ఎన్నికల ప్రచారంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గడప గడప ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావును అధిక మెజార్టీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ 11వ వార్డు



అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని, ఆమె పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు వచ్చినా నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె తెలిపారు. దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెలంగాణ మహిళా మణులకు ఉచిత బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు భరోసా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్నాలకు 500 బోనస్ , రేషన్ కార్డ్ పేదలకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కావున వార్డు ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించి, మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్ దివాకర్ ను సన్మానించిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 3 (మేజర్ న్యూస్: మేడారం మహా జాతరలో గద్దెల పునర్నిర్మాణంలో అహర్నిశలు శ్రమించి అక్కడే ఉంటూ పనులు పర్యవేక్షించి మేడారం జాతరను విజయవంతం చేసిన కలెక్టర్ దివాకర్ టిఎస్ ని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది. వారికి ఈ సందర్భంగా అసోసియేషన్ డైరీ అందజేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, రెవెన్యూ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు, సెక్రెటరీ జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొమురయ్య, సంఘ నాయకులు ఏం రాజు, బి శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, యశ్వంత్, విజయభాస్కర్, శైలజ, రఫీక్, దుర్గారావు, శంకర్, రాజేశ్వరరావు, డి రాజు, బి బాలయ్య, టి సారంగపాణి, జి రాజ్ కుమార్, మాధవి శీతల్, సునీత, సందీప్, రహీం అహ్మద్, దేవేందర్ రావు, నాయకులు పాల్గొన్నారు.


## పౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చిట్యాల, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మూడవ అంగన్ వాడి కేంద్రంలో సెక్టార్ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రదలు మాట్లాడుతూ గ్రామాలలోని అంగన్ వాడి కేంద్రాలలో సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ నిబంధన మేరకు నడపాలన్నారు. అందరికీ ప్రభుత్వం అందించే పౌష్టి కాహారం అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ తౌటం లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు తౌటం నవీన్, జెట్టి కుమార్ లను సన్మానించారు. అనంతరం బాలమృతం, చిక్కి ప్యాకెట్స్ పంపిణీ చేసి ఇద్దరు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సమావేశంలో మహిళా శక్తి కోఆర్డినేటర్ అనూష, మమత, అంగన్ వాడీ టీచర్స్ భాగ్యమ్మ, అరుణ, మహిళలు పాల్గొన్నారు.



# క్యాన్సర్‌కు ఆన్సర్!



హనుమకొండ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య: క్యాన్సర్..! ఈ పేరు వింటే చాలు.. కాళ్లు, చేతులు వణికిపోతాయి. నేటి వైద్య విజ్ఞాన ప్రగతితో క్యాన్సర్ చికిత్సలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకప్పుడు ప్రాణాంతక వ్యాధిగా భావించిన క్యాన్సర్, ఇప్పుడు సమయానికి గుర్తిస్తే మరియు సరైన చికిత్స అందితే, నియంత్రించగల మరియు చాలా సందర్భాల్లో పూర్తిగా నయం చేయగల వ్యాధిగా మారిందని డాక్టర్ రాజేష్ బొల్లం తెలిపారు .అయితే మరోవైపు, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు, శారీరక చురుకుదనం లోపించడం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల వయస్సుతో సంబంధం లేకుండా క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గడిచిన 30 ఏళ్లలో 50 ఏళ్ల లోపు వారిలో క్యాన్సర్ కేసులు ఏకంగా 79 శాతం పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఫిబ్రవరి 4, 'ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం' సందర్భంగా ములుగు 'ఎక్స్' రోడ్, హన్మకొండ లోని రెనోవా బన్ను హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాజేష్ బొల్లం గారి ప్రత్యేక విశ్లేషణ

## నిర్ధారణ పరీక్షలు...

ఈ రోజుల్లో క్యాన్సర్లు ప్రారంభ దశలోనే గుర్తించడానికి అత్యాధునిక పద్ధతులు అభివృద్ధి చెందాయి. ప్రాథమికంగా, రోగి క్లినికల్, మెడికల్ హిస్టరీ, ఫిజికల్ ఎగ్జామినేషన్, మరియు ల్యాబొరేటరీ టెస్టులు ద్వారా వ్యాధి నిర్ధారణ జరుగుతుంది. తదుపరి, వివిధ ఇమేజింగ్ స్కాన్లు అల్ట్రాసౌండ్, డిజిటల్ మామోగ్రఫీ, సిటీ స్కాన్, ఎంఆర్ఐ, పెట్ స్కాన్, అధునాతన మాలిక్యూలర్, బయాప్సీ పరీక్షలు ట్రూ-కట్ బయాప్సీ, ఇమ్యునో హిస్టోకెమిస్ట్రీ , నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సింగ్, ఫ్లో సైటోమెట్రీ, రియల్-టైమ్ పీసీఆర్ , లిక్విడ్ బయాప్సీ వంటి అధునాతన పద్ధతుల ద్వారా క్యాన్సర్ ను గుర్తిస్తున్నారు.

**చికిత్స...** క్యాన్సర్ నిర్ధారణ అయిన తర్వాత, సర్జన్, మెడికల్ ఆంకాలజిస్ట్, రేడియేషన్ ఆంకాలజిస్ట్ సహా ఇతర వైద్య నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ టీమ్ ద్వారా సమగ్ర చికిత్స అందించబడుతుంది. రోగి పరిస్థితిని బట్టి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్సా ప్రణాళిక రూపొందిస్తారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలో కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, హార్మోన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ వంటి అత్యాధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. అయితే సర్జరీ సక్సెస్ రేట్ అనేది క్యాన్సర్ రకం, దాని దశ (స్టేజ్) మరియు తీవ్రతపై ఆధారపడి ఉంటుంది. గతంలో ఏదైనా అవయవానికి క్యాన్సర్ సోకితే, ఆ అవయవాన్ని పూర్తిగా తొలగించాల్సి వచ్చేది. కానీ నేటి ఆధునిక చికిత్సా విధానాలతో, వ్యాధి సోకిన ప్రాంతాన్ని మాత్రమే తొలగించి, మిగతా ఆరోగ్యకరమైన అవయవాలను కాపాడుతూ చికిత్స అందిస్తున్నారు వైద్య నిపుణులు. ఉదాహరణకు, ఒకప్పుడు బ్రెస్ట్ క్యాన్సర్ నిర్ధారణ అయితే రొమ్మును పూర్తిగా తొలగించేవారు. మారిన చికిత్సా విధానాల వల్ల ప్రస్తుతం రొమ్మును పూర్తిగా తొలగించకుండా, కేవలం క్యాన్సర్ కణితులు ఉన్న భాగాన్నే శస్త్రచికిత్స ద్వారా తీసివేసి, మళ్లీ క్యాన్సర్ కణాలు పెరగకుండా అదనపు చికిత్సలు అందిస్తున్నారు. అలాగే, పొత్తికడుపు క్యాన్సర్ చికిత్సలో కూడా కొత్త విధానాలు అందుబాటులోకి వచ్చాయి. రెండు దశల్లో నిర్వహించే హైపర్ థెర్మిక్ ఇంట్రా పెరిటోనియల్ కీమోథెరపీ శస్త్రచికిత్స ద్వారా పొత్తికడుపులోని క్యాన్సర్లు సమూలంగా నిర్మూలిస్తున్నారు. క్యాన్సర్ మరణాల్లో సగానికి పైగా మరణాలు ముందస్తు గుర్తింపు , జీవనశైలి మార్పులతో నివారించవచ్చు. క్యాన్సర్ నివారణకు ముఖ్యమైన జీవనశైలి మార్పులుపొగతాగడం మానేయడం, ఆరోగ్యకరమైన ఆహారం, మద్యం నియంత్రణ,రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం , స్థూలకాయం తగ్గించడం, మహిళలకు రెగ్యులర్ స్క్రీనింగ్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ పాటించాల్సిన మూడు ముఖ్యమైన సూత్రాలు... క్యాన్సర్ భయం కాదు, నిర్లక్ష్యం ప్రమాదం, లక్షణాలు లేకపోయినా స్క్రీనింగ్ అవసరం, ఆరోగ్య జీవనశైలే ఉత్తమ క్యాన్సర్ వ్యాక్సిన్.



## క్యాన్సర్ అంటే ఏంటి...

సాధారణంగా మన శరీరంలో కణ విభజన ఒక క్రమ పద్ధతిలో జరుగుతుంది. అయితే, కొన్ని కణాలు నియంత్రణ కోల్పోయి, అనియంత్రితంగా విభజన చెంది ఒక కణ సమూహంగా ఏర్పడటాన్ని 'క్యాన్సర్' లేదా 'ట్యూమర్' (కణితి) అంటారు. క్యాన్సర్ కణాలు ముందుగా స్థానిక కణజాలం పైన దాడి చేసి వాటిని నాశనం చేయడమే కాకుండా మన శరీరంలోని రక్తం, శోషరస వ్యవస్థ ద్వారా ఇతర అవయవాలకు పాకినప్పుడు దానిని 'మెటాస్టాటిక్ క్యాన్సర్' అని పిలుస్తారు.

## రకాలు..

ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు దాదాపు వందకు పైగా క్యాన్సర్ వ్యాధి రకాలను గుర్తించారు. మన దేశంలో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో రొమ్ము, ఊపిరితిత్తుల, నోటి, గొంతు, గర్భాశయ, అండాశయ, మరియు జీర్ణాశయ క్యాన్సర్లు ముఖ్యమైనవి. ప్రతి సంవత్సరం భారత్లో 13 లక్షల మందికి పైగా కొత్తగా క్యాన్సర్ బారిన పడుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, దురదృష్టవశాత్తు అవగాహన లోపం కారణంగా చాలామంది రోగులు వ్యాధి చివరి దశల్లోనే వైద్యులను సంప్రదిస్తున్నారు.

## ముందుగానే గుర్తిస్తేనే ప్రాణాలు కాపాడుకోవచ్చు...

మన దేశంలో క్యాన్సర్ వ్యాధి, దాని లక్షణాలపై ఇప్పటికీ చాలామందికి అవగాహన లేదు. వ్యాధి తీవ్రత పెరిగిన తర్వాత మాత్రమే గుర్తించటం వలన, పరిస్థితి చాలా సార్లు చేజిక్కించలేని స్థితికి వస్తుంది. అయితే ముందుగానే గుర్తిస్తే క్యాన్సర్ బారినుంచి త్వరగా బయటపడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. క్యాన్సర్లు స్టేజ్ 1 లేదా 2 దశల్లో గుర్తిస్తే దానిని 90 శాతం వరకు నయం చేయగల అవకాశాలు ఉన్నాయి. కానీ స్టేజ్ 4లో గుర్తిస్తే, వ్యాధి నుంచి జీవించగల అవకాశాలు కేవలం 20 నుండి 25 మాత్రమే ఉంటాయి.

**ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2026**

**క్యాన్సర్ జయించడం సాధ్యమే**

**భయం వీడండి..**

**అవగాహనే మీ రక్షణ కవచం!**

**వ్యాధి ముదిరిన తర్వాత ఆందోళన చెందడం కంటే..ముందుగా గుర్తించి ప్రాణాలు కాపాడుకోవడం మిన్న**

**డాక్టర్ రాజేష్ బొల్లం**

**సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలిజిస్ట్**

**రెనోవా బన్ను హాస్పిటల్ ములుగు రోడ్డు**





డాక్టర్ రాజేష్ బొల్లం
సీనియర్ కన్సల్టెంట్
మెడికల్ ఆంకాలజిస్ట్
రెనోవా బన్ను హాస్పిటల్స్
ములుగు ఎక్స్ రోడ్
హనుమకొండ, వరంగల్

## ముప్పనపల్లి దర్గా ఉరుసు ఉత్సవాలకు

# రోడ్డు మరమ్మతులు



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 03(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో నిర్వహించనున్న పవిత్ర దర్గా ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామం నుంచి వెళ్లే రహదారి బాగాలేదని దర్గా కమిటీ పెద్దలు ఉప సర్పంచ్ చీదరి సుమన్ కు తెలపడంతో స్పందించిన ఉప సర్పంచ్ సుమన్ వెంటనే రోడ్డుకి మరమ్మత్తులు చేపించడం జరిగింది. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున







ప్రజలు తరలి వచ్చే అవకాశం ఉండటంతో రోడ్డుకు మరమ్మత్తులు చేపించినందుకు ఉప సర్పంచ్ సేవలను కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా అభివృద్ధి పనుల్లో ముందు ఉండాలని గ్రామస్తులు, దర్గా కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో పళ్ళ శ్రీనివాస్,పలువురు దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నాగుర్లను ఘనంగా సన్మానించిన

# ఫర్టిలైజర్స్ నాయకులు



హనుమకొండ, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మరియు డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన, రైతు బాంధవుడు, రైతుల డీలర్ల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నటువంటి రైతు బిడ్డ, గత 20 సంవత్సరాల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ కు అధ్యక్షుడిగా పని చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై, మొట్టమొదటిసారిగా వరంగల్ కు విచ్చేసిన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ పక్షాన నాయకులు టపాసులు పేల్చి, బాణ సంచాలు కాల్చి, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు ఇచ్చి,శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ ద ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మరియు డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి నా వెన్నంటే ఉండి నన్ను ఒక ఇంటి మనిషి లాగా ప్రోత్సహించారని, ప్రతి విషయంలో తన నిర్ణయాలను గౌరవించి, అసోసియేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్క డీలర్ తన వంతు సహాయ సహకారాలు అందించారని అన్నారు. అలాంటి సమిష్టి కృషితో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల తన ఆనందాన్ని వెలిబుచ్చారు. అలాగే తవ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలం సత్యనారాయణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులైన గాయత్రి రామచంద్రారెడ్డి, లాహోటి శ్రీనివాస్, అచ్చ పరమేశ్వర్, పోలిమెట్ల రమేష్ బాబు,పల్లె రాజేందర్ రెడ్డి,ఆకుల హరేందర్,దేసు ప్రవీణ్,బజ్జూరి సతీష్,అమ్మ జగన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే పేరు మార్పు

### విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

### మల్హర్ లో కాంగ్రెస్ శ్రేణుల బారీ ధర్నా

మల్హర్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య : కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకాన్ని రద్దు పరిచి కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టెందుకే ఉపాది పేరు మార్చి విబి జి రామ్ జి చట్టాన్ని తీసుకు వచ్చిందని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ శ్రేణులు బారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 2005 లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని ఎంతో ఆదర్శంగా తయారు చేసిందని ఉమ్మడి రాష్ట్రంలోని వైయస్ హయాంలో నిరుపేదలకు హక్కులు కల్పిస్తూ దానిని పథకంగా అమలుపరచడం జరిగిందని తెలిపారు. నాటి యుపిఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ పథకాన్ని తీసుకొస్తే అలాంటి గొప్ప పథకాన్ని పేరు మార్చి విబి జి రామ్ జి చట్టాన్ని కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ యత్నించడం హేయమైన చర్య అని ఖండించారు. విబి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు తీర్మానం చేసి ఎంపిడిఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ ఫాక్స్




చైర్మన్ ఇప్ప మొండయ్య, నాయకులు కుంభం రమేష్ రెడ్డి, జంపయ్య, ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు బీముని సారయ్య, జిల్లా యూత్ నాయకులు మండల రాహుల్, సర్పంచులు జంగిడి శ్రీనివాస్, బండి స్వామి, గడ్డం క్రాంతి, బండారి నర్సింగ రావు, మేకల రాజయ్య, చంద్రగిరి సంపత్, కొండ రాజమ్మ, బొమ్మ రజీత, తాడిచెర్ల ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య, వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, తిర్రి అశోక్ గౌడ్, తాటికొండ కేశవచారి, నాయకులు కేసారపు చంద్రయ్య, కిషన్ నాయక్, వేల్పుల రవి, తెప్పేల రజీత, ఎలుబాక సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి



### గెలిచిన వంద రోజుల్లో రైల్వే డిపో నిర్మిస్తాం

### మహ-బాద్ 31, కేసముద్రం 1 స్థానాల్లో బిజెపి పోటీ

### మాజీ పార్లమెంటు సభ్యుడు అజ్మీరా సీతారాం నాయక్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 03మేజర్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థులను అత్యధిక మోజార్టీతో గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తామని అన్నారు .మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకున్న వంద రోజులలో మానుకోటలో రైల్వే డిపో నిర్మిస్తామని అన్నారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు రెబల్స్ బెడద ఉందని, మాటలలో తప్ప అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. మహబూబాబాద్ 31, కేసముద్రం 1 స్థానాల్లో బిజెపి పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు.ఓటరు బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభూ వెంకటేశ్వర్లు, నాయకులు గడ్డం అశోక్,శివర్ధన్ రెడ్డి, శ్యాం సుందర్ లోయ,ఇందు భారతి,బోనగిరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిపిఓ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన జిపిఓల సంఘం

మల్హర్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ భూమిలో మోరం పోసి చదను చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు తహసీల్దార్ ఆదేశాల తో సంఘ టన స్థలానికి వెళ్లిన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల గ్రామ పాలన అధికారి షేక్ అబ్బాస్ పై మరియు రెవిన్యూ సిబ్బంది పై దాడి చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మల్హర్ మండల గ్రామ పాలన అధికారుల సంఘం మండల అధ్యక్షులు రాసూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొట్టం నరేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కె రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా విధుల్లో బాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మోఖపైకి వెళ్లిన గ్రామ పాలన అధికారి షేక్ అబ్బాస్ పై మరియు రెవెన్యూ సిబ్బంది పై దాడి హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఓ సంఘం అధ్యక్షులు



రాసూరి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ గొట్టం నరేష్, వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి రాజు, కోశాధికారి సాదు సంపత్, ప్రఛార కార్యదర్శి రాజేందర్, రాజు, స్వర్ణలత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



### స్వతంత్ర అభ్యర్థి కొలిపాక మౌనిక వేణు

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్ (సూర్య):తనను ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొలిపాక మౌనిక వేణు కోరారు. మంగళవారం ఆమె వార్డులో ఎన్నికల ప్రచారంనిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని అన్నారు.గతంలో బాధిత కుటుంబాలకు తనకు తోచిన రీతిలో బియ్యం అందజేయడం జరిగిందని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ప్రజలకు సేవ చేయాలనే దృడ సంకల్పంతొ ప్రజల ముందుకు వస్తున్న తనను దీవించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన 9వ వార్డ్ బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు

### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుందాం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య: పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని పరకాల మున్సిపాలిటీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మహిళ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు దాసరి పద్మ,బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ దాసరి రమేష్ , 9వ వార్డ్ కు చెందిన ఆడికిశ్చర్ల పరమేశ్వరు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని,పరకాల పట్టణ అభివృద్ధి దిశగా బిఆర్ఎస్ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.

## ప్రజా సమస్యలు వెలికి తీయడంలో సూర్య ప్రత్యేకం

### తహసీల్దార్ కె రవి కుమార్

### సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మల్హర్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య : సూర్య దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీయడంలో ప్రత్యేకం అని మల్హర్ మండల తహసీల్దార్ కె రవి కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె రవి కుమార్ చేతుల మీదుగా సూర్య దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భ్రూమేశ్వర్ రావు, మల్హర్ మండల సూర్య రిపోర్టర్ ముడితనపెల్లి ప్రభాకర్, మహన్యూస్ వీరమనేని సంపత్ రావు, విజన్ ఆంధ్ర రిపోర్టర్ రావుల ఆంజనేయులు, ప్రజాకలం రిపోర్టర్ చొప్పరి రాజు, నాయకులు గంగాధరీ సమ్మయ్య, తాంద్ర మార్క్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

చిట్యాల, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్: నేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయ శ్రీ, ఎంఈఓ కోడెపాక రఘుపతి లు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ మండలంలోని నాలుగు క్లస్టర్ల నుండి మండల స్థాయి సీఎం కప్ క్రీడల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్, యోగ క్రీడాంశాలలో గెలుపొందిన క్రీడాకారులకు నేటి జరిగే మండల స్థాయి క్రీడలో పాల్గొంటారని వారు చెప్పారు. మండల స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలలో ఎంపికైన క్రీడాకారులందరూ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం కప్ క్రీడల కోఆర్డినేటర్ సూదం సాంబమూర్తి పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మరింత మెరుగ్గా ఉండాలి



ధర్మసాగర్ రూరల్, ఫిబ్రవరి 3 ,మేజర్ న్యూస్ సూర్య: పదో తరగతి విద్యార్థులు విద్యా ప్రగతిలో మరింత మెరుగ్గా ఉండేవిధంగా ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా మల్లక్ పల్లి లోని ఉన్నత పాఠశాలలోని పదో తరగతిని కలెక్టర్ సందర్శించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న తరగతిలో పాఠ్యాంశాల బోధన గురించి కలెక్టర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలు, పరిశు భ్రతను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్ట్ ల గురించి ఆరా తీశారు. పాఠ శాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరిని కలెక్టర్ అడిగారు. రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడం, పాఠశాల పరిస రాలు పరిశుభ్రంగా లేకపోవడం, విద్యా ప్రమాణాలు తక్కువగా ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసి సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అక్కడే ఉన్న డీఈవో ఎల్ వి గిరిరాజ్ గౌడ్ ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు చెందిన నాలుగు, ఐదు తరగతులను నిర్వహిస్తున్న తరగతి గదిని కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. ఈ రోజు మెనూ ఏంటి, ఏం వండారు, ఎంతమంది విద్యార్థులకు వంట చేశారు అని మధ్యాహ్న భోజనం వండిన నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలు సుకు న్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఇదే మండలంలోని నారాయణగిరి లో

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి, నారాయణగిరి లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి బాలికలు, బాలుర సెక్షన్లను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలికల తరగతిలో నేచురల్ రిసోర్సెస్ అనే పాఠ్యాంశ బోధన సాగుతుండగా విద్యార్థినులను పాఠ్యాంశానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చేత పాఠ్యాంశాన్ని చదివించారు. విద్యార్థినులకు అప్పటికప్పుడే నేచురల్ రిసోర్సెస్ ఏంటి అనే ప్రశ్నకు జవాబులు రాయాలని చెప్పగా విద్యార్థినిలు సమాధానాలు రాశారు. విద్యార్థినులు రాసిన సమాధానాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పదో తరగతి బాలుర సెక్షన్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ డాక్టర్ బి. రాంధన్, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలు, విద్యార్థుల ప్రగతి సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఉపాధ్యాయుల డైరీని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ఏ విధంగా రివిజన్ చేయిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు బాగుండటంతో పాటు , పదో తరగతి బాలికలు విద్యా ప్రగతి పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులను చదువులో మరింత మెరుగుపరచాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణ (రివిజన్) చేయించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఈవో గిరిరాజ్ గౌడ్, ఎంఈవో డాక్టర్ బి.రాంధన్ , తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో కమటం అనిల్ కుమార్, మల్లకపల్లి, నారాయణగిరి గ్రామాల సర్పంచులు గిన్నారపు లత, పుట్ట రేణుక, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ప్రొఫైల్ తో వచ్చే మెసేజలకు ప్రజలు అధికారులు స్పందించవద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 3 ,మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రొఫైల్ తో వాట్సాప్ లో, ఏ ఇతర సోషల్ మీడియా ద్వారా వచ్చే మెసేజ్ లకు ప్రజలు, అధికా రులు స్పందించవద్దని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సైబర్ క్రైమ్ లకు సంబం దించిన ఇలాంటి చర్య ల పైన పోలీసు లకు ఫిర్యాదు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు ఆకతా యిలు చేసే ఇలాంటి సైబర్ మోసాలకు గురికావద్దని కలెక్టర్ కోరారు.




## ఎన్నికల చట్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా శిక్షణ నోడల్ అధికారి మధురి షా సమన్వయంతో ప్రిసైడింగ్ అధికారులు , అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల కోసం జిల్లా ఎన్నికల యంత్రాంగం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో నిర్వ హించారు. తెలంగాణ మున్సిపాలిటీలు చట్టం, 2019 మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పోలింగ్ విధానాలపై మాస్టర్ ట్రైనర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతు పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి పూర్తి బాధ్యతలు అధికారాలు తెలుసుకోవాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్బుక్ ఒక మార్గదర్శక పుస్తకమని అన్నారు. ఎన్నికల చట్ట నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. బ్యాలట్ బాక్సులను తెరవడం, మూసివేయడం, సీలింగ్, భద్రపరచడం బ్యాలట్ పేపర్ల జారీ, నిర్వహణ, లెక్కల తయారీ, ఓటరు గుర్తింపును రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు పత్రాల ఆధారంగా మాత్రమే నిర్ధారించాల్సిన విధానం ఇండెలిబుల్ ఇంక్ వినియోగం ద్వారా ద్వంద్వ ఓటింగ్ నివారణ ఓటు గోప్యత, పరిరక్షణ, క్యూల నియంత్రణ,మార్క్డ్ ఓటరు జాబితా, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ, బ్యాలట్ పేపర్, అకౌంట్ వంటి చట్టబద్ధ రికార్డుల సరైన



నిర్వహణ పోలింగ్ ప్రారంభం, పోలింగ్ కొనసాగింపు, పోలింగ్ ముగింపు అనంతర ప్రక్రియలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.తక్కువ వయస్సు, అనుమానం ఉన్న ఓటర్లు, కౌంటర్ ఫాయిు సంతకం చేయని సందర్భాలు, పోలింగ్ ముగింపు సమయానికి క్యూలో ఉన్న ఓటర్లకు అనుసరించాల్సిన విధానాలను తెలు సుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని జనరల్ ఆబ్జర్వర్ నరసింహారెడ్డి పర్యవేక్షించి, పోలింగ్ సిబ్బందితో పరస్పర చర్య జరిపారు.ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతత్వం, క్రమశిక్షణ , చట్టపాలన తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్లు మెరుగు రామరాజు, కె. సురేందర్ రెడ్డి ఎన్నికల చట్టాలు, ప్రయోగిక అంశాలపై లోతైన శిక్షణ అందించారు. కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, మహేశ్వర్ రెడ్డి ఘన్పూర్ స్టేషన్, రాధా కృష్ణ, ప్రిసైడింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం

### ఆకట్టుకున్న విద్యార్థుల బోధన వేషధారణ






చెన్నారావుపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారుల పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థి నాగరాజు డీఈఓగా,ఆర్. కీర్తన హెచ్ఎంగా, మధునిషా ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల నిర్వహణ, తరగతి గదుల పర్యవేక్షణ, ఉపాధ్యాయులతో సమావేశాలు వంటి కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించారు.విద్యార్థుల ప్రదర్శనలు, ప్రసంగాలు, క్రమశిక్షణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించబడినట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. జడ్జిలుగా ఉపాధ్యాయులు గజవెల్లి సుందర్, వర్ధెల్లి సతీష్ కుమార్ వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.




# మొప్పనపల్లిలో దర్గా ఉరుసు ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 03(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో హజ్రత్ సయ్యద్ మొహమ్మద్ షా వలీ అలైహి రెహ్మా దర్గా ఉరుసు ఉత్సవాలు ఫిబ్రవరి 5 నుంచి 7 వరకు నిర్వహించనున్నట్లు దర్గా కమిటీ తెలిపింది.ఫిబ్రవరి 5న సండల్ షరీఫ్, ఫిబ్రవరి 6న ఉరుసు కార్యక్రమం, ఫిబ్రవరి 7న బదావా కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జల్సా-ఏ-అజ్మత్, ఉలమా బయానాత్, ఖురాన్ ఖానీ, ఫాతిహా తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉరుసు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని దర్గా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

### పశు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ దొంతమాల సంతోష్



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: పశు వైద్య శిబిరాలను రైతులు గ్రామ ప్రజలు సభినియం చేసుకోవాలని ఓబులాపూర్ సర్పంచ్మ గుంత ల్ల సంతోష్ అన్నారు. బుధవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశువులకు ఉచిత నట్టల నివారణ శిబిరాన్ని నట్టల మాత్రలు వేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు నట్టల నివారణ మాత్రలు తప్పకుండా వేయించాలని అలాగే డాక్టర్ల సలహాలు సూచనలు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎంపెల్లి సమ్మయ్య, వార్డు మెంబర్లు, లొంక మహేందర్, చీపురు వెంకటస్వామి,కారోబార్ మొగల గాని అశోక్, అలుగోజు శేఖర్, దొంతమాల పుల్లయ్య,లింగంపల్లి బాబూ రావు,చిన్నపాక సోమయ్య, జానీ,వెటర్నరీ డాక్టర్లు,గ్రామస్తులు, కందిక సురేష్,కందిక సుగుణ, చీపురు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### మిషన్ పదవ తరగతి పోస్టర్ ఆవిష్కరణ

### ఎంఈఓ చిదిరాల సుధాకర్

### ఎస్ఐ దాసరి సుధాకర్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్



టేకుమట్ల ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య : రాబోయే 2026 మార్చి లో నిర్వహించే పదవ తరగతి పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచి అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు అందించే ప్రోత్సాహక బహుమతులను పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని టేకుమట్ల మండల విద్యాశాఖ అధికారి చిదిరాల సుధాకర్, టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో టేకుమట్ల ఉన్నత పాఠశాలలో మిషన్ పదవ తరగతి పోస్టర్ ఆవిష్కరణకు ఎంఈఓ చిదిరాల సుధాకర్, టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రవేశపెట్టిన మిషన్ పదవ తరగతి కార్యక్రమం బృహత్కరమైనదని, ఇట్టి విషయంలో అభినందనీయమని వారన్నారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమం గొప్ప ప్రోత్సాహకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2.2 కోట్ల నగదు బహుమతులను అందచేయనున్నారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి ఐదు లక్షల రూపాయలు, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి మూడు లక్షల రూపాయలు, ప్రతి జిల్లా టాబరుకు రెండు లక్షల రూపా యలు,119 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గ నుంచి ఒక టాపర్ కు లక్ష రూపాయల చొప్పున, అలాగే 612 మండలాలలో పేపర్లకు రూపాయలు పదివేల రూపాయలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తారని వారు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 2026 మార్చిలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల్లో హాజరవుతున్న విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కాల్వ శ్రీరాంపూర్ బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పూదరి శివప్రసాద్, బేతు రాజు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరను అప్రతిష్ట చేస్తే సహించం



## తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్

తాడ్వాయి ఫిబ్రవరి 3మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ జాతర మేడారం 2026 అంగరంగ వైభవంగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు జీవన విధానం ఆచార వ్యవహారాలు కట్టుబాట్లతో ఆదివాసి పూజారుల ప్రకృతి పూజలతో ఎటువంటి కల్మషం లేకుండా జరిగిందని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.అరుణ్ కుమార్ అన్నారు.అహర్నిషలు కృషి చేసిన అధికారులకు ప్రత్యేక ఆదివాసీ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం మేడారంలో విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా ఆదిమ సంస్కృతి సాంప్రదాయాలు తో జరిగిన ఈ జాతరలో నూతనంగా ప్రభుత్వం తీసుకున్న గ్రానైట్ శిలలపై కొన్ని వేల సంవత్సరాల కాలం పాటు సజీవంగా ఆదివాసుల అస్తిత్వాన్ని కాపాడేలా ఉన్నప్పటికీ ఇవన్నీ జీర్ణించుకోలేక జాతర అనంతరం జాతర ఫెయిల్యూర్ అని ఒక నినాదం తీసుకుని వచ్చి కొన్ని పత్రికలు, రాజకీయ పార్టీలు దుమ్మెత్తి పోయటం ఇది ఆదివాసీల ఆస్తిత్వాన్ని ఆదిమ సంస్కృతికి వ్యతిరేకంగా వ్యవహరించడమే అని అన్నారు. మేడారం జాతరలో 13 ఏళ్ల బాలికపై అత్యాచారం ప్రభుత్వం అధికారుల వైఫల్యం అని విషం చిమ్ముతు వార్తలు రాయటం సిగ్గుచేటని అన్నారు.ఛత్తీస్గడ్ భక్తులంతా ఆదివాసీలు మహిళలు అత్యాచారం చేసినట్టు నేర చరిత్రలో పోలీస్ స్టేషన్ లో ఎక్కడ సూచిన కనిపించదన్నారు. స్త్రీని అత్యంత పవిత్రంగా భావించే చత్తీస్గడ్ వాసులు ఎం విధంగా మా జాతరలో అత్యాచారం చేస్తారని మండిపడ్డారు.సమ్మక్క సారలమ్మ లు అంటేనే అడవి తల్లులని అటువంటి అడవి తల్లుల జాతర లో అత్యాచారాలకు తావు లేదని అన్నారు.ఈ సంఘటనపై తుడుం దెబ్బ ఆదివాసి సంఘాలు విచారణ జరిపమన్నారు. కేవలం రెడ్ ట్రూత్ పేస్ట్ కు సంబంధించిన ఒక కంపెనీ వాటిని విక్రయించే క్రమంలో ఒక మహిళ దొంగతనం చేసిందనే దానిపైన చిన్న గొడవ జరిగిన క్రమంలో అక్కడి ఒక ఫ్యామిలీ వచ్చిన సందర్భంలో ఈ ఫ్యామిలీ కూడ దొంగతనం చేసిందని నెపంతో ఒక 13 ఏళ్ల పాపని అక్కడున్నవారు మందలించి చేయి చేసుకున్న సందర్భంలో ఆ సందర్భాన్ని అత్యాచారం జరిగినట్టు కొన్ని పత్రికలు క్రియేట్ చేశాయని అవాస్తవంగా రాయటం ఆ కుటుంబం నీ బజారుకి ఈడ్చటమే అని అన్నారు.దానిపై పోలీస్ శాఖ విచారణ జరిపి నిజనిర్ధారణ చేయాలని కోరారు.

మంత్రి సీతక్క ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేకుండా సమ్మక్క సారలమ్మ జాతర ఒక పండుగగా భావించి అన్ని రాజకీయ పార్టీల ప్రాతినిధ్యాన్ని గుర్తిస్తూ అందరికీ ఆహ్వానాలు ఇస్తూ జాతరలో అందరిని ఒకే రీతిలో స్వాగతం పలికి దర్శనాలు చేయించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు పొడెం బాబు, సమ్మక్క పూజారి సిద్ధబోయిన స్వామి,మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చ పటేల్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సుకన్య సునీల్ దొర, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్, కొర్నిబెల్లి ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర నేతలు గొంది, రాకేష్ ,రంజిత్ తుడుందెబ్బ నాయకులు పొడెం శోభన్, మోకాళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి మృతి

### పలువురు నాయకుల సంతాపం



మల్హర్, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ సూర్య : మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి (79) గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గుర్రై హైదరాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల రాంరెడ్డి మొదట ఖమ్మంపల్లి సర్పంచ్ గా, ఎంపీపీగా తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి ఎమ్మెల్యే గా 1994 లో అప్పటి మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు పై గెలుపొందారు. మాస్ లీడర్ గా పేరొందిన రాంరెడ్డి నిరంతరం పేద ప్రజల అభ్యున్నతికి, విద్యుత్, సాగునీరు, రైతు సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసి ప్రజల మన్ననలు పోందారు. మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని మంథని నియోజకవర్గంలో ఉదృతం చేసి జైలు జీవితం గడిపారు. నేడు సాయంత్రం ఆయన భౌతిక కాయాన్ని మంథనికి తీసుకుని వస్తున్నట్లు గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం. రాంరెడ్డి మృతి తీరని లోటు అని వారి మృతి పట్ల నియోజకవర్గంలోని పలువురు నాయకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

### 4 వ వార్డు బీ ఆర్ఎస్ అభ్యర్థి బూర్ల రాజేశ్వర్ ముదిరాజ్



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి03,మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శివునిపల్లిలోని 4 వ వార్డులో బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా తాను బరిలో ఉన్నానని వార్డు ప్రజలు తనను ఆశీర్వదించాలని బూర్ల రాజేశ్వర్ ముదిరాజ్ కోరారు. మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.వార్డును అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచుతానని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవకునిగా పని చేస్తానన్నారు.కావున వార్డువార్డు ప్రజలు తనను దీవించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి ఫిబ్రవరి3(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ భూక్య హుస్సేన్ అన్నారు మంగళవారం మండలంలోని గట్టికల్, శివరామపురం గ్రామాలలో గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు, మహిళలకు, యువకులకు విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రాప్ లోను తీసుకున్న రైతులు ఏడాది కాలంలో పునరుద్ధరణ చేయడం వలన ఏడు శాతం వడ్డీ మాత్రమే పడుతుందని,కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే మూడు శాతం వడ్డీ రాయితీ పొందవచ్చని అన్నారు. రైతులు వెంటనే బ్యాంకుకు వచ్చి రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. లేనియెడల వడ్డీ రాయితీ రాను రాను అధిక వడ్డీ విధించబడుతుందని తెలిపారు. సైబర్ నేరాలపై ఖాతాదారులు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆధార్ కార్డు నెంబర్, బ్యాంకు వివరాలు,ఓటిపి లను అపరిచిత వ్యక్తులకు చెప్పకూడదని అన్నారు.ఇతర బ్యాంకులతో పోల్చితే టి జి బి లో ఫిక్స్ డిపాజిట్ లపై అధిక వడ్డీ పొందవచ్చు అన్నారు. వయోవృద్ధులకు ఇంకా అదనపు వడ్డీ వర్తిస్తుందని తెలిపారు. ఆన్లైన్ లావాదేవీల సమయంలో స్మార్ట్ ఫోన్లను వాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కళాజాత ద్వారా ప్రైవేట్ సంస్థల్లో జరిగే మోసాలను, గ్రామీణ బ్యాంకుల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సుమన్,క్యాషియర్ శైలజ,సబార్డినేట్ అంజి,ఆయా గ్రామాల సర్పంచులు చెవు హేమలత, శీల హేమలత రెడ్డి, సీసీ సుధాకర్, హైరిక్స్ బ్యాంకు మిత్ర ఉబ్బని సింహాద్రి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**ఘనపూర్ మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదాం**

**18 మంది కౌన్సిలర్ అభ్యర్థుల చేతికి బీ-ఫాం అందజేత**

**నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏకైక లక్ష్యం**

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.కడియం కావ్య**



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ (సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంగళవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 18 మంది కౌన్సిలర్ అభ్యర్థుల చేతికి బీ-ఫామ్ లు అధికారికంగా అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్యారంటీ పథకాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ పార్టీ కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎంపీ కోరారు. గత పాలకులు స్టేషన్ ఘనపూర్ను మున్సిపాలిటీ చేస్తానని గత ఎమ్మెల్యే మాటలు చెప్పడమే తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాతే స్టేషన్ ఘనపూర్ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ లో జరుగుతున్న అభివృద్ధిని చూసే ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.గతంలో వర్షం పడితే స్టేషన్ ఘనపూర్ వరదమయంగా మారేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకుండా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో ఇప్పటికే రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత మరో రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామని ప్రకటించారు.స్టేషన్ ఘనపూర్ను ఒక మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని అన్నారు. శివునిపల్లి చాగల్, ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ మున్సిపాలిటీ గెలుపు బాధ్యతను తానే తీసుకుంటానని అభ్యర్థుల గెలుపు కోసం మనందరం కలిసి పని చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకొని పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే మున్సిపాలిటీకి వచ్చే నిధులు సక్రమంగా వినియోగించుకోవచ్చని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని 18కి 18 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో సాగునీరు, విద్య, వైద్య, వ్యవసాయం, విద్యుత్ రంగాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు. గత 15 ఏళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉన్న స్టేషన్ఘనపూర్ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధికంగా స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.1400 కోట్ల నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పలు దఫాలుగా నిర్వహించిన సర్వేలు, టీపీసీసీ సర్వేల నివేదికల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేశామని తెలిపారు.పార్టీ తీసుకున్న నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని, అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. టికెట్ ఆశించి అవకాశం దక్కని ఆశావాహులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో పార్టీ వారికి మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ మారాజోడు రాంబాబు,చిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,మార్కెట్ వైస్ ఛైర్మెన్ నూకల ఐలయ్య,మండలాధ్యక్షుడుజూలుకుంట్ల సిరిష్ రెడ్డి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి,మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వార్డు ప్రజల ఋణం తీర్చుకుంటా ఆశీర్వదించండి




**7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అన్నెపు సుమలత కుమార్**

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధి చాగల్లులోని 7 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా అన్నెపు సుమలత కుమార్ పోటీలో నిలబడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేతుల మీదుగా ఆమె బీ-ఫామ్ తీసుకుని వార్డులో ఎన్నికల ప్రచారంచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు ఆశీర్వదిస్తే వార్డులోని సమస్యల పరిష్కారానికి పాటు పడుతానని తెలిపారు. వార్డు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి ఒక సేవకురాలిగా పనిచేస్తానన్నారు.వార్డు ప్రజలే తనకు దేవుళ్లని గెలిపిస్తే వారి ఋణం తీర్చుకుంటానని అన్నారు. వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మెన్ అన్నం బ్రహ్మారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్, పెన్నుల పంపిణీ



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని షాపెల్లి గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాలలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్కులు, పెన్నులు బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సురేష్ గౌడ్, మనకి బాత్ మండల కోఆర్డినేటర్ ఏడెల్లి కార్తీక్ లు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాల పిల్లలకు చేయూత అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు మరింత చేయి తన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత సెల్ మండల కోఆర్డినేటర్ తాళ్లపల్లి ప్రేమ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఓ బాబూరావు సేవలు ప్రశంసనీయం




## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సీపీఓ కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్:సిపిఓ బాబూరావు సేవలు ప్రశంసనీయమనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ఐడిఓసి కార్యాలయంలో బుధవారం, జనవరి 31న పదవీ విరమణ చేసిన ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) బాబూరావుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, బాబూరావు తన 37 సంవత్సరాల సుదీర్ఘ సేవా కాలంలో విధుల పట్ల నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో పనిచేసి ప్రణాళిక విభాగానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని ప్రశంసించారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రణాళిక శాఖకు విశేష సేవలు అందించారని తెలిపారు.విధుల నిర్వహణలో బాబూరావు చూపిన అంకిత భావం ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది సేవల ముగింపు కాదని, అనుభవంతో సమాజానికి మరింత దోహదపడే కొత్త అవకాశాలకు ఆరంభమని ఆయన అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాబూరావు జనవరి 31న పదవీ విరమణ చేసి, ప్రణాళిక విభాగంలో 37 సంవత్సరాల



పాటు సుదీర్ఘంగా సేవలందించిన విషయాన్ని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు బాబూరావును శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టిజిఓ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిడిఓల సంగం అధ్యక్షులు భాస్కర్, టీఎన్జీఓ అధ్యక్షులు బూర రవికుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకరయ్య తదితరులు పాల్గొని పదవీ విరమణ చేసిన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభించిన సర్పంచ్ మోహన్ రావు



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని వడ్డెగూడెం ఎస్సీ కాలనీలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరైన 10 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ నిర్మాణ పనులను బుధవారం స్థానిక సర్పంచ్ కుల్ల మోహన్ రావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్వాల్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ రాజేశ్వరరావు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## 69 వ బాక్సింగ్ జాతీయస్థాయి పోటీలకు హిమ్మత్ నగర్ విద్యార్థిని ఎంపిక



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన తాటికాయల చరిష్మా భీమారం లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరము చదువుచున్న విద్యార్థిని బాక్సింగ్ లో 69 వ ఎస్ జి ఎఫ్ ఐ జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ శీలం పార్థసారథి బుధవారంఒక ప్రకటనలో తెలిపారు. 69 వ జాతీయ స్థాయి పోటీలు ఈనెల 5 నుండి 9 వరకు కర్ణాటక రాష్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎంపిక అయినా విద్యార్థిని చరిష్మా ని మాజీ ఓలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ స్వామి చరణ్, మాజీ బాక్సింగ్ జిల్లా సెక్రటరీ నర్సింహులు,కోచ్ లు మామిడిపల్లి రమేష్,సందేల శాంసన్,కళాశాల ప్రిన్సిపాల్ సుభాషిణి,పి.ఈ.టి వనమాల,ప్రియదర్శిని కళాశాల బృందం ఆనందంగా ఉందని అన్నారు.చరిష్మా రెండవ సారి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది అని చరిష్మా తల్లిదండ్రులు చిరంజీవి,అపర్ణ తెలిపారు. అలాగే హిమాయత్ నగర్ గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమయ్య అభినందనలు తెలిపారు. మన గ్రామం నుండి చరిష్మా ఎంపిక కావడం అదృష్టం గా భావించి మన రాష్ట్రానికి పతకాలు తీసుకోని రావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఇంతల రాజు, ప్రజాప్రతినిధులు,బంధువులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు 'బీ-ఫామ్లు' అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మంగళవారం బీ-ఫామ్లను అందజేస్తూ అభ్యర్థులకు ఎమ్మెల్యే నాగరాజు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ . ప్రచారంలో ప్రజల నుంచి లభిస్తున్న ప్రేమ, ఆదరణ చూస్తుంటే అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారన్న నమ్మకం కలుగుతోందన్నారు.అభ్యర్థులు వార్డు వారీగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, అందరినీ కలుపుకొని గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ప్రజారంజక పాలన, అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓటర్ల ఆశీర్వాదాలు పొందాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి ఆధ్వర్యంలో సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, సీనియర్ నాయకులు వరద రాజేశ్వర రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాబాట

## - గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న

దంతాలపల్లి, ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బొడ్లాడ గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న అధ్యక్షతన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా గ్రామ ప్రజలు,రైతుల నుంచి లూజులైన్,మిడిల్ పోల్ లైన్ ఎక్స్టెన్షన్, వ్యవసాయ మోటార్లు, గ్రామంలో ఇండ్ల మీది నుంచి వెళ్తున్న విద్యుత్తు లైన్లకు సంబంధించి, బిల్లులు ఎక్కువ తక్కువ రావడం, కరెంటు వైర్లపై నుంచి చెట్ల కొమ్మలకు సంబంధించి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ ప్రజాబాటలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విద్యుత్ అధికారులను కోరారు.మెరుగైన విద్యుత్ సరఫరా కోసం,వినియోగదారులకు అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి,విద్యుత్ వినియోగంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజాబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అందుకు అనుగుణంగా విద్యుత్ సిబ్బంది పని చేయాలన్నారు.విద్యుత్ సమస్యలు ఎదురైతే వినియోగదారులు సంబంధిత అధికారులను, ఉద్యోగులను సంప్రదించడం, ఫిర్యాదులు చేయడం వంటి అంశాల పై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,సబ్ ఇంజనీర్ తరుణ్, గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మొండ్రాయి గ్రామ టీఆర్ఎస్ పార్టీ నాయకులు



కొడకండ్ల,ఫిబ్రవరి3 మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పు చేయడం జరిగింది. వారి యొక్క కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ఆపత్కాలంలో అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది . ఈనాటి ఈ కార్యక్రమానికి గ్రామములోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.ధోపాటి యాదగిరి దీకొండ వెంకటేశ్వరరావు బొబ్బలి కనకయ్య బూర్గుల కమలాకర్ సోమయ్య సతీష్ ఉపేందర్ దివాకర్ అనిల్ మల్లేష్ అంజయ్య ఉపేందర్ నరేష్ రవి బాలరాజ్ యాదగిరి ప్రసాద్ మొగులయ్య అంజయ్య మధు యాకన్న పరామర్శించి. మనోధైర్యాన్ని ఇచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ 30 కౌన్సిలర్ అభ్యర్థుల జాబితా విడుదల

## – మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయు 30 మంది కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సుదీర్ఘంగా ఆలోచించి అన్ని సామాజిక వర్గాలతో కూడిన బలమైన కౌన్సిలర్ అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది.ఈ ఎన్నికలలో తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ అభ్యర్థుల ఎంపికకు సహకరించిన పార్టీ నాయకులకు ,పార్టీ శ్రేణులకు ,కార్యకర్తలకు నా కృతజ్ఞతలు.ఆశావాహులకు భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుంది.ఇదే స్ఫూర్తితో, సమన్వయంతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు, కారు గుర్తు విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అభ్యర్థుల పేర్లు 1 వవార్డు కడారీ కవిత – కుమారస్వామి 2 వ వార్డు గోలి అనిత – శ్రీనివాస్ రెడ్డి 3 వ వార్డు మండల కుమారస్వామి 4వ వార్డు బీరం నాగిరెడ్డి,5 వ వార్డు బొడుగు సంధ్యారాణి – శ్రీనివాస్ 6వ వార్డు వేణుముద్దల శ్రీధర్ రెడ్డి 7 వ వార్డు మోతే తిరుపతిరెడ్డి 8 వ వార్డు పెండెం కళ్యాణి – వెంకటేశ్వర్లు 9 వ వార్డు రాయుడి కీర్తి దుష్యంత్ రెడ్డి 10 వ వార్డు నాగిశెట్టి పద్మ ప్రసాద్ 11 వ వార్డు పెండ్యాల జ్యోతి – ప్రభాకర్ 12 వ వార్డు ఇస్లావత్ రజిత రాజన్న నాయక్ 13 వ వార్డు అంగోత్ సుధాకర్ లాల్ 14 వ వార్డు బుస శిరీష – రాజు 15వ వార్డు మీరాల ఐలయ్య యాదవ్ 16 వ వార్డు బానోతు నవీన్ నాయక్ 17 వ వార్డు నల్లా మనోహర్ రెడ్డి 18 వ వార్డు దొమ్మటి రమ్య – సంతోష్ గౌడ్. 19 వ వార్డు గాలి శ్రీనివాస్ యాదవ్,20 వ వార్డు వాసం కరుణ – సాంబయ్య 21 వ వార్డు శివరాత్రి స్వామి 22 వ వార్డు మాదాసి ప్రవీణ్.23 వ వార్డు మంద రిషిత – ప్రసాద్ 24 వ వార్డు పెండెం శివానంద్ 25 వ వార్డు నాడెం సునీత – శాంతి కుమార్ 26 వ వార్డు మండల శ్రీదేవి – శ్రీనివాస్ 27 వ వార్డు గిరగాని హైమావతి – సాంబయ్య గౌడ్ 28 వ వార్డు చింతల రేఖా టార్జాన్ 29 నాగెల్లి పద్మ వెంకటనారాయణ గౌడ్ 30 వ వార్డు బండి ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నుండి 30 వార్డ అభ్యర్థుల పూర్తి జాబితా అని తెలిపారు.

# ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో

# భారీ రాస్తారోకో ధర్నా

- మృత్యు గుంతలనుండి కాపాడండి
- అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ ,పార్టీల వైఫల్యమే బచ్చన్నపేట ప్రజలకు శాపం
- బచ్చన్నపేటలో వెంటనే రహదారి వేయాలి
- ఫైట్ ఫర్ బచ్చన్నపేట ప్రజలు



బచ్చన్నపేట ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట లో రహదారి వెంటనే వేయాలని డిమాండ్ చేస్తూ ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో మంగళవారం భారీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైట్ ఫర్ బచ్చన్నపేట వ్యవస్థాపకులు పైస రాజశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం మూలంగా ప్రతిరోజు ఎంతోమంది ఈ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం పార్టీ ప్రభుత్వ ల వైఫల్యం వల్లనే బచ్చన్నపేట ప్రజలకు శాపంగా మారిందని వారు అన్నారు.రోడ్డుపై ఉన్న గుంతలు మృత్యు గుంతలుగా మారాయని బైకులపై వెళ్లిన పలువురు యువకులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు పత్రికల ద్వారా సమస్యను విన్నవించిన కూడా అధికార యంత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవ రిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న వారి షాపుల్లోకి విపరీతంగా దుమ్ము వెళ్లడంతో వారు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. మాస్క్ పెట్టితేనే షాపు తెరవాలే తప్ప, వేరే మార్గం లేదన్నారు. కలెక్టర్ రావాలి. రోడ్డు నిర్మాణం పై హామీ ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా విరమించాలని ఎస్ఐ హమీద్ కోరిన వారు వినలేదు. జిల్లా స్థాయి అధికారులు రావాలి, తమకు కచ్చితంగా హామీ ఇవ్వాలి అంటూ మొండికేశారు.విషయం తెలుసుకున్న తహసిల్దార్ హస్సేన్ రాస్తారోకో వద్దకు వచ్చి, రోడ్డు నిర్మాణంపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో మాట్లాడి, పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఫైట్ ఫర్ బచ్చన్నపేట యూత్ ఉపాధ్యక్షులు సభ్యులు మాల్యాల అఖిల్ మాల,దండుగుల మురళి,కొత్తపల్లి శ్రీను, యాకం రెడ్డి,అష్రఫ్ ,దేవరకొండ మహేష్, పాల సందీప్ ,గందమల నాగరాజు,స్టాలిన్,రసూల్ ,సత్యనారాయణ,కర్రె విజయ్,గందమల్ల సమ్మేశ్వర్, శ్రీకాంత్,నర్సింగ సతిష్ సాయికుమార్ నాయకులు కొండి వెంకటరెడ్డి ,జిల్లా సందీప్, దొంతుల చంద్రమౌళి ,నగేష్ ,చింతల వెంకటయ్య,గిరబోయిన బల సిద్ధులు, నగేష్, బషీర్, వెంకటేశ్వర్లు,అజయ్, రాజు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి

## - తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర




కొత్తగూడ, ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏ వాయిదాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టి ఎస్ సి పి ఎస్ ఇ యూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడ మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో డీఏలను చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రస్తుతం అవి 60కి చేరాయని తెలిపారు. ఈ వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు రూ. 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న రూ. 700 కోట్ల నిధులలో భాగంగా ఈ నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో (టీ ఎస్ సి పి ఎస్ ఇ యూ) మండల అధ్యక్షుడు వాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సువర్ణపాక కృష్ణ, మండల బాధ్యులు జాడి ప్రభాకర్, సుభాష్, మహిళా కార్యదర్శి రాజేంద్ర, వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు, సీపీఎస్ సంఘ బాధ్యులు, మరియు పలువురు సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బలవర్ధకమైన ఆహారంతోనే ఆరోగ్యం

## - ఆశా వర్కర్లు మెరుగైన వైద్య సేవలను అందించాలి
## - ఉత్తమ వైద్య సేవలందించిన సిబ్బందికి ఘన సన్మానం
## - వైద్యాధికారి డాక్టర్ కవిత







దంతాలపల్లి,ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించి,అంతర్జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన మహిళా వైద్య సిబ్బందిని మెమెంటో,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బలవర్ధకమైన ఆహారంతోనే తల్లి బిడ్డ అందరూ క్షేమంగా ఉంటారని, ఆశా వర్కర్లు మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్ల పరిధిలో 12 వారాల లోపు గర్భిణీ స్త్రీల నమోదు తప్పనిసరిగా చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మొదటి, రెండవ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేయించాలని, మూడవ మరియు నాలుగవ పరీక్షలను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని స్త్రీ వైద్య నిపుణులచే చేయించుకోవాలని తెలిపారు.అవసరమైన సందర్భాల్లో 102 వాహన సేవలను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.అలాగే, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మరియు సిజేరియన్ ఆపరేషన్ల వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలను కోరారు.వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం పూర్తయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కీటక జన్య వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా నివారణకు ప్రతి శు క్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.అలాగే, అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ కోసం 30 సంవత్సరాల పై బడిన వారందరికీ పరీక్షలు నిర్వహించి,ఆభా కార్డులో నమోదు చేయాలన్నారు. అనంతరం వైద్య సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ కవితను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సంజీవరావు, బీమా నాయక్, మంగమ్మ, సుజాత,చందు, అనూష, సత్యనారాయణ, చలపతి,స్టాఫ్ నర్సులు కవిత, స్వప్న, ఏఎన్ఎంలు సుభద్ర, కలావతి, సుమతి,విజయ,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను సత్కారించిన అధ్యాపకులు




కొత్తగూడ ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఐదు సంవత్సరాల సర్వీస్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, ప్రిన్సిపాల్ బి. వెంకన్న ను కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించింది.గత ఐదేళ్లుగా కళాశాల అభివృద్ధిలో, విద్యార్థుల క్రమశిక్షణ మరియు ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంలో వెంకన్న గారు విశేష కృషి చేశారని అధ్యాపకులు కొనియాడారు. పరిపాలనలో ఆయన చూపిస్తున్న దక్షత, అందరినీ కలుపుకుపోయే తత్వం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ వెంకన్న మాట్లాడుతూ.. తన ఐదేళ్ల ప్రస్థానంలో సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితోనే కళాశాలను మరింత ముందుకు తీసుకువెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మనో ప్రగతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - శ్రీ వెంకటేశ్వర మండల సమైఖ్య కమ్యూనిటీ కోఆర్డినేటర్ గుంటిపల్లి యాకయ్య








కొడకండ్ల ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : మంగళవారం కొడకండ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న వికలాంగుల విభాగానికి స్పెషల్ కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్న జి యాకయ్య. ప్రతి నెల నిర్వహించే కార్యక్రమాని ఉద్దేశించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పీచ్ థెరపీ మరియు ఆర్థోపెడికల్ కు సంబంధించిన స్పెషల్ ట్రైలర్లు వస్తుంటారు, అందులో భాగంగా మంగళవారం రోజున శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య వారి ఆధ్వర్యంలో నిర్వహించే విభిన్న ప్రతిభావంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి, ఏపీఎం నరసయ్య ఎన్.హెచ్.సి సిసి యాకయ్య స్పెషలిస్టులు శిరీష శ్యామల ఫిజియోథెరపీ డాక్టర్ సురేష్ యాక్టివిస్టు ఇందిరా మరియు సీసీలు గౌరవ ఎమ్మెల్యే జన్మదిన జన్మదినోత్సవ సందర్భంగా పిల్లలందరికీ పండ్ల ఇవ్వడం జరిగింది. కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మరియు సర్పంచులు స్థానిక సర్పంచ్ వీరందరూ హాజరు కావడం జరిగింది. విభిన్న ప్రతిభావంతులు దివ్యాంగులకు కొడకండ్ల మండలంలో ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు టిడబ్ల్యూజేఏ నివాళి

- మీ మరణం వృధా కాదు
- గంజాయి మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి
- టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్



గూడూరు ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య): నిజామాబాద్ జిల్లాలో గంజాయి స్మగ్లర్ల దాడిలో వీధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ప్రాణాలు కోల్పోవడం పట్ల ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్( టిడబ్ల్యూజేఏ ) మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుంది. మంగళవారం గూడూరు మండల కేంద్రం లోని ఎక్సైజ్ స్టేషన్లో కానిస్టేబుల్ సౌమ్య కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి ల వ్యాసనాలకు జీవితాలను శున్యం చేసుకోవద్దని యువత కు సూచనలు చేస్తూ, గంజాయి అక్రమాలకు తావు లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నా అబ్కారీ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. అబ్కారీ శాఖ పట్ల ప్రభుత్వం మరింతగా చొరవ తీసుకుని వారి పట్ల బాధ్యతయుతంగా ఉండాలని డిమాండ్ చేశారు. అబ్కారీ కానిస్టేబుల్ సౌమ్యకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ తరుపున నివాళులు అర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..

- సర్వేలు చేసిన అనంతరమే అభ్యర్థుల ఎంపిక
- పనిచేసే వారికే టికెట్లు
- 32 వార్డులను కైవసం చేసుకుంటాం
- వామపక్షాలతోనే కలిసి మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్(సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం సంక్షేమం, పట్టణాల అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపడుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులైన అభ్యర్థులను సర్వేలు చేసిన అనంతరమే ఎంపిక చేసి వార్డు కౌన్సిలర్ గా నియమించామన్నారు. నిరుపేదల కోసం పనిచేసే అభ్యర్థులకే టికెట్లు ఇచ్చామని, వారంతా మునిసిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తారని వెల్లడించారు. 32 మంది అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ తరపున బి ఫామ్ లను అందజేశామన్నారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ పోటీ చేసే 32 వార్డులను సైతం కైవసం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. వామపక్షాలతోనే కలిసి మునిసిపాలిటీ అభివృద్ధి వామపక్షాల సహకారంతోనే మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తెలిపారు. మొదటినుంచి సిపిఐ పార్టీతో పొత్తు ఉంటుందని, ఆ నేపథ్యంలోనే సిపిఐ పార్టీకి ప్రాధాన్యత ఇచ్చామన్నారు. సిపిఎం పార్టీకి నాలుగు సీట్లు ఇవ్వడంతో పాటు మరొక వార్డులో ఫ్రెండ్లీ పోటీ చేస్తున్నామన్నారు. అదేవిధంగా సిపిఐ పార్టీకి కూడా నాలుగు వార్డులు కేటాయించి మరొక వార్డులో ఫ్రెండ్లీ పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సంసిద్ధంగా ఉందన్నారు. అయితే సిపిఐ పార్టీకి 6 నుంచి 7 సీట్లు కావాలనడంతో మునిసిపాలిటీలో పొత్తు కుదరలేదన్నారు. దీంతో సిపిఐ పార్టీ శ్రేణులు ఆగ్రహంతో వెళ్లారని వివరించారు. సిపిఐ, సిపిఎం పార్టీలతో కలిసి మునిసిపాలిటీ అభివృద్ధిని చేపడుతామన్నారు. రెండేళ్లలో రూ.80 కోట్లతో అభివృద్ధి పనులు ఇటీవలనే మహబూబాబాద్ మున్సిపాలిటీలో రూ. 80 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇందులో రూ.20 కోట్లతో తాగునీటి కోసం ఖర్చు చేశామన్నారు. రూ. 60 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు కేటాయించామన్నారు. మున్సిపాలిటీలో పోటీ చేసే వార్డు కౌన్సిలర్లు 50 శాతం మంది కొత్త వారేనని వారిని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలను చేరవేయడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తారని వివరించారు.

# పబ్లిక్ టీవీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్ఐ

దేవరుప్పుల ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య): పబ్లిక్ టీవీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో మీడియా రిపోర్టర్లతో కలిసి ఆవిష్కరించిన ఎస్ఐ ఊర సృజన్ కుమార్. సమాజంలో మీడియా నాలుగవ పిల్లర్ గా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చేరవేస్తూ పరిష్కరించే దిశగా పనిచేయడం అభినందనీయమని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ టీవీ రిపోర్టర్ తోడేటి ఆంజనేయులు, వి5 న్యూస్ రిపోర్టర్ గుండు సుధాకర్ మా తెలంగాణ న్యూస్ రిపోర్టర్ బడుగు శ్రీకాంత్ జై భీమ్ న్యూస్ రిపోర్టర్ ఫత్తేపురం శేఖర్ ఎఎస్ఐ సదానందం పోలీస్ పోలీస్ కానిస్టేబుళ్లు యాకేష్ యాకుబ్ అశోక్ విడ్స్ స్వచ్చంద సంస్థ కౌన్సిలర్ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కు గూడూరులో ఘన నివాళులు

– సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో సంతాప సభ



గూడూరు ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) నిజామాబాద్ లో గంజాయి స్మగ్లర్ల దాడిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల గూడూరు ఎక్సైజ్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామని ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఐ బిక్షపతి మాట్లాడుతూ,సౌమ్య విధి పట్ల చూపిన అంకితభావం ప్రతి ఎక్సైజ్ సిబ్బందికి స్ఫూర్తిదాయకం. గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై పోరాటంలో ప్రాణత్యాగం చేసిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం సంపూర్ణ అండగా నిలవాలి అని గంజాయి స్మగ్లింగ్ నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరింత అప్రమత్తతతో పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎక్సైజ్ సిబ్బంది, అధికారులు పాల్గొని సౌమ్యకు నివాళులర్పించారు.

# ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

- ఘనంగా నిర్వహించిన మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్



కొడకండ్ల,ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య) : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్న యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడకండ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మార్కెట్ డైరెక్టర్లు నాయకులతో కలిసి సురేష్ నాయక్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తూ పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకై శ్రమిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నియోజకవర్గ యూత్ నాయకులు, మండల నాయకులు,ఏఎంసి డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మహిళా నాయకులు.సోషల్ మీడియా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహమ్మద్ జమాల్ భౌతికదేహానికి నివాళులు కుటుంబానికి పరామర్శ



దేవరుప్పుల ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన మహమ్మద్ జమాల్ మరణించగా మంగళవారం వారి భౌతికదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి రెడ్డి గ్రామ సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి నవీన్ మండల సీనియర్ నాయకులు కొత్త జలంధర్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

- డిఎంఅండ్‌హెచ్‌ఓ రవి రాథోడ్
- ఆశాకార్యకర్తల ముఖ్యసమావేశంలో ప్రసవాలపై అవగాహన
- కీటక జనిత వ్యాధుల నివారణకు ఫ్రైడే డ్రైడే



నెల్లికుదురు ఫిబ్రవరి3 మేజర్ న్యూస్(సూర్య) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోసాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలనిడి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ చైతన్య,రమ్య ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలముఖ్యసమావేశమైనఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంఅండ్ హెచ్ ఓ రవిరాథోడ్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో తల్లి బిడ్డ ఆరోగ్యాలను పెంపొందించి,మాతృ మరణాలను తగ్గించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల పరిధిలో12 వారాల లోపు గర్భిణీ స్త్రీల నమోదు తప్పనిసరిగా చేయాలనిఅన్నారు.సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని అన్నారు. కీటక జనిత వ్యాధులైన డెంగు,మలేరియా, చికెన్ గునియా ఫైలేరియా నివారణకుఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోసూపర్వైజర్స్,ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది

## - కొత్తగూడ ఎంపీడీవో మున్వర్

కొత్తగూడ ఫిబ్రవరి 03 ( మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రంలోని స్పోర్ట్స్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలను ఎంపీడీవో మన్వర్ శు క్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతమైన క్రీడాకారులను వెలికి తీసేందుకుదోహదపడుతున్నాయని ఆయన అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని పేర్కొన్నారు.మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు పంపించేందుకు ఈ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మున్వర్ తెలిపారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్, గోకుల్, డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఓలేటి జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ కొమ్మాలు, బాస్కెట్ బాల్ సెక్రెటరీ కుమార్, పిడి లు దేవేందర్, వెంకన్న, విజయ లలిత, మౌనిక, రజిత పంచాయతీ కార్యదర్శులు రాజేందర్ సుమన్ నరేష్ కృష్ణ క్రీడా నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గెలుపొందిన విజేతలకు సీఎం కప్ బహుమతులు

- విద్యార్థుల జీవన సమతుల్యతను, నైపుల్యాలను పెంపొందించుకునేదే క్రీడా స్ఫూర్తి
- ఆత్మకూరు మండల తహసిల్దార్ ఎన్. జగన్ మోహన్ రెడ్డి
- ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాసరెడ్డి

ఆత్మకూరు ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామీణ విద్యార్థులను ప్రగతి బాటలో నడిపేందుకు క్రీడాకారుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసి స్వీయ క్రమశిక్షణ నైతిక స్ఫూర్తి మైదానంలో అలవర్చుకునే విధంగా జీవన సమతుల్యతను నైపుణ్యాలను పెంపొందించుకునేలా క్రీడా స్ఫూర్తిని విద్యార్థుల్లో కల్గించేలా ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సీఎం కప్ క్రీడోత్సవాల ముగింపు వేడుక మంగళవారం జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు క్రీడాస్థలంలో అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. పలు క్రీడల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు సీఎం కప్ బహుమతులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి–రాజు, ఆత్మకూరు ఎస్సై రవీంద్రా చారీ, కన్వీనర్ మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి ఎస్జీఎఫ్ ఐ సెక్రటరీ రజిత, శంకర్ ,సురేష్ ,శ్రీలక్ష్మి, సుమలత , విద్యార్థులు ,పుర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయమొనర్చారన్నారు.



# సాంస్కృతికసహజ వనరుల సంరక్షణ శిక్షణకు ఎంపికైన ఉపాధ్యాయురాలు అంజుమ్ సుల్తానా

## - అభినందించిన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావు



నెల్లికుదురు ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్(సూర్య) సాంస్కృతిక సహజ వనరుల సంరక్షణ న్యూఢిల్లీ శిక్షణ కార్యక్రమానికి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల సాంఘిక ఉపాధ్యాయురాలుగా తాను ఎంపిక కావడం జరిగిందనిఅంజుమ్ సుల్తానా అన్నారు. ఉపాధ్యాయురాలు సుల్తానా చరవాణిలో మాట్లాడుతూ ఈశిక్షణను ఎస్ సిఈఆర్ టి తెలంగాణ, సిసిఆర్ టి న్యూఢిల్లీ వారు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమముఖ్య ఉద్దేశంభారతదేశ సాంస్కృతిక వారసత్వం,సహజ వనరుల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం,2020 జాతీయ విద్యా విధానంలోసూచించిన విధంగావిద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యాన్ని,వారసత్వ పరిరక్షణను అలవర్చడం,పాఠశాల స్థాయిలోకళారూపాలు ప్రకృతి సంరక్షణవిలువలనుబోధనలో భాగంగా చేర్చడంద్వారా విద్యార్థుల్లోభారతీయ వారసత్వాన్ని ప్రోత్సహించే అలవాటును పెంపొందిం చవచ్చని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల్లోదేశభక్తి సంస్కృతి పట్ల గౌరవంతో పాటుబాధ్యతాయుతంగాతీర్చిదిద్దడంలోకీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.శిక్షణ కార్యక్రమానికి ఎంపికైనందుకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపినట్లు ఆమె తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

## - మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు



దేవరుప్పుల ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆదేశాల మేరకు కేకును కోసి మిఠాయిలు పంచుకొని ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండే యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యే నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముఖ్యంగా మహిళల సాధికారత పేదల సంక్షేమం గ్రామీణ అభివృద్ధికి ఆమె చేసిన ఆదర్శప్రాయమని దేవరుప్పుల మండల ప్రజల ఆశీర్వాదాలతో యశస్విని రెడ్డి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ మహ్మద్ రసూల్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల రమేష్, జక్కుల గంగరాజు, చింత చంద్రయ్య, పారుపెల్లి శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాసంపల్లి సాత్విక్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఎనిమిదో వార్డులో విస్తృత ప్రచారం



మరిపెడ, ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి బానోత్ శిరీష నరేష్ నిర్వహించారు.ఎనిమిదో వార్డులో ప్రజలను నేరుగా కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలో వచ్చిందని బాకీ కార్డును ప్రజలకు వివరించారు.బిఆర్ఎస్ ను గెలిపిస్తే మరిపెడ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహిళలు యువకులు ఉన్నారు

# మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ టోర్నమెంట్

- గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ దోహదం చేస్తుంది
- మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ
- శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక ఆరోగ్యం బాగుంటుంది.తహసిల్దార్ అబిద్ అలీ





చెన్నారావుపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ మంగళవారం సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట సాయి శివానంద్ అధ్యక్షతన జరిగిన క్రీడా పోటీలలో ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ ,మండల తహసిల్దార్ అబిద్ అలీ, ఎంఈఓ బైరి సరళ పాల్గొన్నారు.ఉప్పరపల్లి ,చెన్నారావుపేట ,పాపయ్యపేట జల్లి,అమీనాబాద్ ఐదు క్లస్టర్లు కలిపి మండల స్థాయి మహిళలు మరియు పురుషుల విభాగంలో కోకో, కబడ్డీ ,వాలీబాల్ అథ్లెటిక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పెషల్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ టోర్నమెంటు దోహదపడుతుందని తెలిపారు. తహసిల్దార్ అబిద్ అలీ మాట్లాడుతూ ప్రతినిత్యం యువతీ యువకులు కనీసం గంటసేపైనా వ్యాయామం ,ఆటల్లో పాల్గొనాలని, శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక ఆరోగ్యము బాగుంటుందన్నారు. వివిధ గ్రామాల నుంచి వందలాది మంది క్రీడాకారులు మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు వీరగొని స్వప్న, బిక్షపతి , మంజుల ,నరసింహ రాములు, రమేష్ క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ జట్ల మధ్య ఆసక్తికరంగా పోరుకొనసాగింది.

## యంగ్ రైటర్స్ మిలన్‌కు పడిదం రాజేందర్ ఎంపిక



చెన్నారావుపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య : హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ పక్కన పూలే అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసఫీ ప్రాంగణంలో జరిగే కొత్తతరం కవుల మిలన్ కు అక్కడ చెడ గ్రామానికి చెందిన యువ కవి గాయకుడు పడిదం రాజేందర్ ఎంపిక కావడం జరిగింది. ఫిబ్రవరి 7,8 తేదీలలో రెండు రోజులు జరిగే ఈ వర్క్ షాప్ కు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 40 మంది సెలెక్టెడ్ కవులలో పడిదం రాజేందర్ ఉండడం ఆయన కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. దీన్ని ఉద్దేశించి పడిదం రాజేందర్ మాట్లాడుతూ.. సమాజ మార్పు కోసం బహుజన సిద్ధాంతంకై నాకలంలోని సిరా అనునిత్యం నిజాయితీగా పనిచేస్తుందని. పాటలు,కథలు,కవితలు, వ్యాసాల రూపంలో సమాజాన్ని మేలుకొలుపుతానని నన్ను ఎంపిక చేసిన మేధావులకు, సీనియర్ కవులందరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, జిలుకర శ్రీనివాస్, కవయిత్రి మెర్సీ మార్గరెట్, స్కైబాబా,పేర్ల రాము,హాథిరాం సభావట్, కవి యాకుబ్, తగుళ్ల గోపాల్, జి లక్ష్మీనారాయణ సంఘీశెట్టి శ్రీనివాస్ జూపాక సుభద్ర బండారి రాజ్ కుమార్ చల్లపల్లి స్వరూప రాణి ఎం.వినోదిని, కోయి కోటేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, వనపట్ల సుబ్బయ్య తదితరులు హాజరుకానున్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన తహసిల్దార్







నల్లబెల్లి ,ఫిబ్రవరి 3, మేజర్ న్యూస్ సూర్య, మండలంలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్ గురుకుల విద్యాలయంలో సీఎం కప్ క్రీడా పోటీలను తహసిల్దార్ ముప్పు కృష్ణ ప్రారంభించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ మండల స్థాయిలో సీఎం కప్ ఆడే క్రీడాకారులు మంచి ప్రతిభను కనబరిచి నియోజకవర్గ ,జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, విజయపథంలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కబడ్డీ ,కోకో, అథ్లెటిక్స్ ,వాలీబాల్, తదితర గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనురాధ, కాకతీయ పాఠశాల డైరెక్టర్లు రామారావు, కాకతీయ ప్రిన్సిపాల్ రణధీర్ రెడ్డి, రుద్రగూడెం సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు లక్ష్మీ సుధాకర్, పీఈటీలు రవీందర్, దేవిలాల్ ,నాగరాజు, దేవేందర్, మహేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరులో నాలుగు స్థానాల నుండి పోటీ










మరిపెడ,ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్(సూర్య):ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండా పార్టీ సిపిఎం మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు ఉండగా వాటికి రెండోసారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం మొదటిసారిగా ఏ పార్టీతో పొత్తు లేకుండా ఎన్నికల బరిలోకి దిగింది. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగింపు కావడంతో వారు వేసిన నామినేషన్లను ధ్రువీకరిస్తూ అధికారులు వారికి సుత్తి కొడవలు నక్షత్రం గుర్తును కేటాయించడం జరిగింది. నాలుగో వార్డ ఎస్సీ సామాజిక వర్గ రిజర్వేషన్ నుండి బాణాల శైలజ,ఆరో వార్డు నుండి జనరల్ స్థానంలో అలవాల మహేష్ పోటీలో నిలిచారు.8వ వార్డు నుండి జనరల్ మహిళ స్థానం నుండి అలవాల యాకమ్మ,12వ వార్డు లో జనరల్ స్థానం నుండి పార్టీ ఆర్గనైజర్ బాణాల బాణాల రాజయ్య ను ఎన్నికల బరిలో మొదటిసారిగా నిలిచారు. రేపటినుండి జరిగే ఎన్నికల ప్రచార సభలో జిల్లా మండల నాయకులు పాల్గొని సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య కోరారు.గత 30 సంవత్సరాలుగా గతంలో ఉన్న గ్రామ పంచాయతీ నేడున్న మరిపెడ మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం చేశాయని,ఎన్నికల కోసం వస్తున్న ఆయా పార్టీల అభ్యర్థులను ప్రజలు నిలదీసి ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా సిపిఎం అత్యధిక మెజార్టీతో ఆదరించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సీఎం కప్ ఆటల పోటీలు

## – ఎంపీడీఓ అద్వైత

ఖానాపూరం సూర్య (మేజర్ న్యూస్) ఖానాపూర్ మండల కేంద్రములో అశోకగర్ లోని సైనిక్ స్కూల్లో సీఎం కప్పు ఆటల పోటీలలో భాగంగా అన్ని గ్రామాల నుంచి మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సైనిక్ స్కూల్ ఆవరణలో మండల టాపర్స్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వేత మాట్లాడుతూ పల్లెటూరు నుంచి విద్యార్థినీ విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా అన్ని ఆటల పోటీలలో పాల్గొని మండల స్థాయిలో జరిగే అటువంటి ఆటల పోటీలకు ఇక్కడికి వచ్చినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆటలతోపాటు చదువులో కూడా ముందుండాలని మీకు ఉన్నటువంటి ఆశయాలను మీరే నెరవేర్చుకునేటువంటి సమయము అని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు గమనించి మంచి మార్గాలను ఎంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మరియు అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ జాడి అచ్యుతం తాసిల్దార్ నంగులూరి రమేష్ మరియు మండల విద్యాధికారి చరణ్ సింగ్ మరియు ఎస్ఐ రఘుపతి అశోక్ నగర్ సర్పంచ్ జాడి అచ్యుతం బుధరావుపేట సర్పంచి పెసరు రాణి బొటమి తండా సర్పంచ్ భాను టీచర్స్ టీటీడీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# నెల్లుట్ల గ్రామ అభివృద్ధికి బాటలు

- జాతీయ రహదారి 365బి అంతర్గత రోడ్ల అనుసంధానం
- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపురం ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. జాతీయ రహదారి 365బి దీని గ్రామ పంచాయతీరాజ్ రోడ్లకు అనుసంధానం చేస్తూ చేపట్టిన రోడ్డు విస్తరణ మరియు సుందరీకరణ పనులు పూర్తయ్యాయి. సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రత్యేక చొరవతో లింగాలఘణపూర్ రోడ్డు మరియు శివాలయం రోడ్డును అత్యంత వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామానికి మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ప్రధాన రహదారిని గ్రామ రోడ్లతో కలపడం వల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడి గ్రామానికి కొత్త కళ వచ్చిందని తెలిపారు. శివాలయానికి వెళ్లే భక్తులకు, ప్రయాణికులకు ఈ రోడ్డు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామెర కావ్య ప్రభాకర్ ఉపసర్పంచ్, బత్తిని అశోక్ కుమార్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు, వార్డ్ సభ్యులు : గొరిగె సందీప్, బత్తిని వేణు గౌడ్, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల విల్సన్, గొరిగె సాయిలు. నాయకులు: కొండ్ర యోనా, కొత్తకొండ గంగాధర్, ఉప్పల విజయ్, రవి, సతీష్, అబ్బయ్య, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఖాజ షరీఫాని గెలిపించండి

## – దాసరి కళావతి మాజీ జడ్పిటిసి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్): చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఖాజా షరీఫా ని అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను నేరుగా అర్థం చేసుకొని పరిష్కరించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆమె పేర్కొన్నారు..కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి భారీ మెజారిటీతో గెలిపిస్తే, 12వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, 12వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి ఖాజా షరీఫ్ ను గెలిపించి, అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలుపుల యాదగిరి, అంజయ్య, గద్దల మహేందర్, సంతు, సోషల్ మీడియా ఇన్చార్జ్ అస్రాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న




మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 03మేజర్ న్యూస్): ఈ నెల 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి కుంట్ల నాగన్న అన్నారు. మంగళవారం మున్సిపాల్ అడ్డాల దగ్గర విస్తృతంగా కరపత్రాలు పంచుతూ ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని విబిజి రామ్ బిల్లును రద్దుచేసి నరేగా పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని, విత్తన విద్యుత్ చట్టాల సవరణ ఉపశమించుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సపన కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి కార్మికుడికి ప్రమోషన్ ఇవ్వాలని కనీస వేతన రూ, 26 వేల ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, మట్టి ఖర్చుల కింద 50 రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ అయితే వారి స్థానంలో వాళ్ళ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎన్ ఎం ఆర్ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి వ్యక్తిగత ఇన్సూరెన్స్ రూ,10 లక్షలు చేయించాలని, కార్మికులకి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లలో కార్మికులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పుచ్చకాయలు ఎల్లయ్య, ఇమ్మడి పద్మ, అర్చన రాము, విజయ్, చిరంజీవి, రాజు, పద్మ, మంజుల, వెంకటేష్, మోహన్, భాస్కర్, నాగేశ్వరావు, రాణి, విజయ, ధనమ్మ, వినయ్, భాస్కర్, ఉపేంద్ర, రాణి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధశరణాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు




దేవరుప్పుల ఫిబ్రవరి 03 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ ఆధ్వర్యంలో సీతారాంపురం ప్రేమా సదన్ అనాధవృద్ధ శరణాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు వరకెల రతన్ జీ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్ నాయక్, కాడబోయిన గణేష్, ఎండి రసూల్ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న యాదవ్ రాంబోజిగూడెం పరీధుల భాస్కర్ మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ సీనియర్ నాయకులు రెడ్డిరాజుల రమేష్ తీగల వెంకన్న గుగులోత్ నరేందర్ యూత్ సోషల్ మీడియా పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ లోడంగి అశోక్ మొగుల్లహరీష్ వార్డ్ సభ్యులు బాషిపాక కుమార్ సోమన్న పులిగిల్ల అఖిల్ ఆకుల సంతోష్ చింత ఉపేందర్ బానోత్ వెంకన్న మాసంపల్లి సాత్విక్ కలకుంట్ల సాయి నేత పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించిన సర్పంచ్



కొత్తగూడ ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల సాధిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పొడుగు రమేష్ భార్య కోమల అనారోగ్య కారణాలతో మృతి చెందగా గ్రామ సర్పంచి ఆలూరి కిరణ్ కుమార్, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోమల మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. వీరికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పులుసుం సరోజన పాపయ్య, మాజీ ఉపసర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్‌లు గ్రామయూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎస్ లో జిల్లాను ప్రథమ స్థాయిలో నిలపాలి

## - జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్





కొత్తగూడ ఫిబ్రవరి 03 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ మండల కేంద్రంలోని యంపీపీఎస్ పాఠశాలలో జరుగుతున్న ఎదుళ్లపల్లి, బత్తులపల్లి కాంప్లెక్స్ సమావేశాన్ని మంగళవారం రోజున జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్ సందర్శించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ..జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల ఎఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్టులు,మరియు ఈ నెలలో నిర్వహించబడే జాతీయ టెస్ట్ లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని దాని కోసం ఉపాధ్యాయులు అందరూ ప్రతి పాఠశాలలో కలిసికట్టుగా మూడో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణం పెంపొందించడానికి కృషి చేయాలని అలాగే ప్రతి పాఠశాలలో నాణ్యమైన బోధనపై ప్రధానంగా దృష్టి పెట్టాలని, ముఖ్యంగా ఫౌండేషనల్ లెర్నింగ్, చదువుతెరువు, గణిత ప్రాథమిక నైపుణ్యాల్లో విద్యార్థుల పురోగతి స్పష్టంగా కనిపించాలి అనిసూచించారు. రాబోయే పది పరీక్షలో ఎఫ్ ఏ ఒ ఎస్ ఏ పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు లక్ష్యబద్ధమైన శిక్షణ, డౌట్ క్లియరెన్స్ సెషన్లు, ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు.పాఠశాలల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షించడం, తల్లిదండ్రులతో సమన్వయం పెంచడం, విద్యార్థుల్లో అభ్యాస ఉత్సాహాన్ని పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు.ప్రతీ కాంప్లెక్స్ రీసోర్స్ టీమ్ టీచర్లకు అకడమిక్ సపోర్ట్ ఇవ్వడం, క్లాస్‌రూం అబ్జర్వేషన్లు జరపడం, ఉత్తమ పద్ధతులను ఇతర పాఠశాలలకు విస్తరించే విధంగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్, స్మార్ట్,క్లాస్,రూమ్స్,కార్యక్రమాలను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల పట్ల అందరూ బాధ్యతతో వ్యవహరించి, ప్రతి పాఠశాలను ఉత్తమ విద్యా సంస్థగా తీర్చిదిద్దే దిశలో కలిసి పని చేయాలని డి ఈ వో కోరారు. అంతకు ముందు ఎం పీ పీ ఎస్ వెలుబెల్లి, కొత్తగూడ పాఠశాలలను సందర్శించారు. అనంతరం గుంజేడు పాఠశాలను సందర్శించి.. పాఠశాలకు విద్యార్థులను స్కూటీ పై తీసుకొస్తున్న తీరును అభినందించి ఉపాధ్యాయుడు శ్రీనివాస రావును సన్మానించారు. ప్రతి ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు ఆయన వెంట ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ ఏసీజీ మందుల శ్రీరాములు ఏఎస్సీ సంతోష్, బత్తులపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సరియా, సి ఆర్ పి ఉపేందర్, ఉపాధ్యాయులు తదితరున్నారు

# ఎమ్మెల్యేను డిసిసి అధ్యక్షురాలిని నిలదీసిన సిపిఐ శ్రేణులు

- సిపిఐ కి పొత్తు మోసం చేసిన కాంగ్రెస్
- మోసం చేసిన కాంగ్రెస్ ను ఓడించండి సిపిఐ జిల్లా కార్యదర్శి
- సిపిఐ పార్టీని నాయకులను అభ్యర్థులను నమ్మించి మోసం చేసిన మానుకోట ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షురాలు.
- సిపిఐ అభ్యర్థిని ప్రలోభ పెట్టి చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్ లో కాంగ్రెస్ చేర్చుకొని మోసం చేసిన మానుకోట ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 03, మేజర్ న్యూస్(సూర్య): మానుకోట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పొత్తు కుదుర్చుకొని పోదాం అని నమ్మించి ఐదు సీట్లు ఇస్తామని మరొకసారి మూడు సీట్లు ఇస్తామని చివరగా 36వ వార్డులో ఫ్రెండ్లీ కాంటెస్ట్ అని నమ్మించి ఇప్పుడు పొతే లేదని సిపిఐ పార్టీని పొత్తు మోసం చేసిన కాంగ్రెస్ ను మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి పిలుపునిచ్చారు ఎమ్మెల్యే మురళి నాయక్ ను డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా ను స్థానిక నామినేషన్ కేంద్రం డిగ్రీ కళాశాలలో సిపిఐ శ్రేణులు నిలదీసి నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా బి విజయ సారథి మాట్లాడుతూ సిపిఐ పార్టీని నాయకులను అభ్యర్థులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లాయని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు హైదరాబాద్ లో మొదలు పెట్టిన చర్చలు సీట్లు ఇస్తాం కలిసి పోదాం అంటూ దశలవారీగా చర్చలు జరుపుతూ నేడు మోసం చేసిన తీరు ప్రజలందరూ గమనించారన్నారు ముఖ్యంగా ఎమ్మెల్యే మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా నమ్మించి గొంతు కోసారన్నారు గత ఎమ్మెల్యే ఎన్నికలలో పక్కన ఉండి చేయితనందించి భారీ మెజార్టీతో గెలిపించిన సిపిఐ నేతలను నట్టేట ముంచిన మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా ఆధ్వర్యంలో వస్తున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు ఇదే కాకుండా సిపిఐ 19వ వార్డు అభ్యర్థిని అయిన చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్ ను ప్రలోభవ పెట్టి కాంగ్రెస్లో చేర్చుకొని టికెట్ ఇచ్చి సిపిఐని మోసం చేశారన్నారు ఈ సందర్భంగా స్థానిక నామినేషన్ కేంద్రం ప్రభుత్వాలు డిగ్రీ కళాశాలలో సిపిఐ నేతలు శ్రేణులు మోసాన్ని తట్టుకోలేక ఒక్కసారి పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మురళి నాయక్ ను డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమాను నిలదీసి నిరసన తెలిపారు అన్నారు ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని ప్రజల కోసం ఉద్యమించి కాంగ్రెస్ చేతులో తీవ్రంగా మోసపోయిన సిపిఐ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మరియు పార్టీ నేతలు పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి కట్లోజు పాండురంగాచారి తండ సందీప్ వెలుగు శ్రవణ్ ఎండి ఫాతిమా బానోత్ లింగ్య నాయక్ మేక వీరన్న ఆబోతు అశోక్ నాగేల్లి యాకమ్మ చింతకుంట్ల శ్రీదేవి వెలుగు అశ్విని నర్ర సంధ్య ఆబోతు సరళ బానోతు పావని మరియు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అభ్యర్థులకు బీఫామ్ అందజేత



మరిపెడ,ఫిబ్రవరి 03,మేజర్ న్యూస్(సూర్య): మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించి,బీ- ఫామ్ అందజేసిన మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి 1. లూనావత్ రవి 2. బి.భద్రమ్మ శీను 3. బానోత్ కిషన్ 4. బల్లెం సురేష్ 5. బోడ భాస్కర్ 6. జె.కౌసల్య గణేష్ 7. జి.శోభారాణి 8. బానోత్ శిరీష నరేష్ 9. గుగులోత్ గోరి రవి 10. బి.బేబీ శ్రీ రవి 11. లావుడియా సత్యవతి 12. భయ్యా భద్రం 13. గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి 14. శ్రీరాములు 15. బాలాజీ ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మంద నందిని



వర్ధన్నపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య : ఈనెల 2వ తేదీన జేఎన్ఎస్ హనుమకొండ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ (16 సంవత్సరాలు) ఎంపిక పోటీలో వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని మంద నందిని (10 వ తరగతి) పాల్గొని తన క్రీడా ప్రతిభతో నిజామాబాద్ జిల్లా కుమ్మరి పల్లి లో ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జట్టుకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు జలగం రఘువీర్ తెలిపారు. తన క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎం. నందిని ని గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ప్రపోజ్ సునీత మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు

# బిజెపి పార్టీలో చేరికలు



వర్ధన్నపేట ఫిబ్రవరి 3 మేజర్ న్యూస్ సూర్య. వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికలవేళ నేడు వర్ధన్నపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాలుగు ఐదు వార్డుల కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలలో నుండి సుమారు యాభై మంది యువకులు బీజేపీ లో చేరడం జరిగిందని వారిని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కండువా కప్పి స్వాగతం తెలుపుతూ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ గుజ్జుల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి,కార్పొరేటర్ గందే నవీన్, కొత్తపల్లి రాజేశ్వర్ 4వ వార్డు ఇంచార్జి జడ సతీష్, కుందూరు మహేందర్ రెడ్డి,మహిళా నాయకురాలు మంజుల రెడ్డి, పర్వతగిరి మాజీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్, జాటోత్ వినోద్, శ్రీను, రమేష్, యాకుబ్, వినోద్, దినేష్, అనిల్, సిద్ధూ, నితిన్, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు